# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



- అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులకు తెలిపారు.

16లో...


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 24, డిసెంబర్ 2024 | 16 పేజీలు


## సమష్టి కృషి ఫలితంగానే

# ఉత్తమ సంస్థగా సింగరేణి



2 లో..

ఆర్జీ I జీఎం డి.లలిత్ కుమార్

ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** 135 సంవత్సరాలుగా ఉద్యోగుల సమష్టి కృషి ఫలితంగానే ఉత్తమ ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణి పేరు దక్కించుకుందని ఆర్జీ I జీఎం డి.లలిత్ కుమార్ అన్నారు. 136వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆర్జీ I యాజమాన్యం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా చేపట్టారు. ముఖ్య అతిథిగా జీఎం డి.లలిత్ కుమార్ హాజరై వేడుకలను ప్రారంభించారు. ముందుగా జీఎం కార్యాలయం ఆవరణలో జెండా ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుంచి బైక్ ర్యాలీగా స్థానిక జవహార్ లాల్ నెహ్రు స్టేడియంకు వెళ్లారు. ఈ సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జీఎం ప్రారంభించారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపించాలి

కలెక్టర్ పమేలా సత్పతి



2 లో..

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: ఆటపాటలతో పాఠాలు బోధిస్తూ, పౌష్టికాహారం అందిస్తున్నామని చిన్నారులను తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని కలెక్టర్ పమేలా సత్పతి విజ్ఞప్తి చేశారు. సోమవారం కరీంనగర్ రూరల్ మండలం చెర్లబూత్కూరు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్ వాడీ కేంద్రానికి, దాతలు బుట్టి శారద, విక్రమ్‌లు సమకూర్చిన ఆట వస్తువులను అందించారు.

## ఎస్సారెస్పీ కెనాల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



సారంగాపూర్ ప్రభాత వార్త : మండలంలోని రేచపల్లి గ్రామంలో 12/ఎల్1, రంగాపేట్ 12/ఎల్ కెనాల్లను. సోమవారం జిల్లా కలెక్టర్ బి .సత్య ప్రసాద్, ఆర్డిఓ మధుసూదన్‌తో కలిసి పరిశీలించారు.

16లో...

## మావోయిస్టు అగ్రనేత

# ప్రభాకర్‌రావు అరెస్టు

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం కాంకేర్ జిల్లా పోలీసుల అదుపులో

- ఇతని తలపై రూ.25లక్షల రివార్డు
- పలు రాష్ట్రాల్లో డజన్ల కొద్ది కేసులు
- 40 యేండ్లుగా ఉద్యమంలోనే ..

2 లో..





**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** మావోయిస్టు అగ్రనేత, దండకారణ్య సబ్ జోనల్ కమిటీ సభ్యుడు ప్రభాకర్ అలియాస్ బాలమూరి నారాయణరావును ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం కాంకేర్ జిల్లా పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. కాంకేర్ జిల్లా అంతఘర్ పోలీసు స్టేషన్ పరిధిలో ప్రభాకర్‌రావు తన అనుచరులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు డీఆర్జీ, ఎస్టీఎఫ్, సీఆర్పీఎఫ్ బలగాలు పథకం ప్రకారం ఆయన ఉన్న రహస్య ప్రాంతాన్ని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. ఈయన గత 40 సంవత్సరాలుగా మావోయిస్టు ఉద్యమంలో వివిధ హోదాల్లో పనిచేశాడు. ఆంధ్ర, తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్‌తో పాటు అనేక రాష్ట్రాల్లో ఇతనిపై పలు కేసులు ఉన్నాయి.

# సమష్టి కృషి ఫలితంగానే ఉత్తమ సంస్థగా సింగరేణి





మొదటి పేజీ తరువాయి..

అనంతరం మాట్లాడుతూ ముందుగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యం 72 మిలియన్ టన్నులుండగా, ఇప్పటి వరకు 48.03 మిలియన్ టన్నుల లక్ష్యానికి గాను 44.10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిందని తెలిపారు. ఆర్జీ 1 ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 49.40లక్షల టన్నులు కాగా, ఇప్పటి వరకు 43.82లక్షల టన్నులకు గాను 31.03లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి 89శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని నమోదు చేసుకున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సాధ్యమైనంత వరకు ఆర్జీ 1కు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి ప్రతీ ఒక్కరూ తమవంతు బాధ్యతగా కృషి చేద్దామని, మారుతున్న బొగ్గు అవసరాలు, డిమాండ్ నేపథ్యంలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంచి ఉత్పత్తి వ్యయం తగ్గించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు స్వామి, మడ్డి ఎల్లయ్య, ఆరెల్లి పోశం, సిఎంఒఎఐ నాయకులు పొనగోటి శ్రీనివాస్, ఎస్‌సిఎస్‌టిఇఎ గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ బంగారు సారంగపాణి, శ్రావణ్ కుమార్, హన్మంత రావు, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, కుమారస్వామి, పర్చేజ్ అధికారి బీమా, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, ఏజెంట్ చిలక శ్రీనివాస్, రమేష్, డిజిఎం వర్క్‌షాప్ జితేందర్ సింగ్, ఫారెస్ట్ అధికారి కర్ణ తదితరులున్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపించాలి





మొదటి పేజీ తరువాయి..

అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు మూడు లక్షల విలువైన ఆట పరికరాలను పంపిణీ చేయడంపై బుట్టి శారద, విక్రమ్ ను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు దాతలు కూడా ముందుకు రావాలని కోరారు. చిన్నారుల సంక్షేమానికి ప్రైవేటుకు ధీటుగా అంగన్ వాడీ కేంద్రాల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.. చిన్నతనంలో నేర్చుకునే మంచి అలవాట్లే,ఉజ్వల భవిష్యత్తుకు దోహదం చేస్తాయన్నారు. ఆటపాటలతో చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం, జ్ఞానం పెరిగేలా ప్రీస్కూల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగడి కేంద్రాల పరిధిలోని చిన్నారుల వయసును బట్టి ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. చిన్నారుల ఎదుగుదలపై పర్యవేక్షిస్తూ, నెలవారీగా వివరాలను నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించే సభకు వచ్చి అన్ని వివరాలు తెలుసుకోవాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత,జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, గ్రామ పంచాయతీ అధికారి సంజీవరావు, అర్బన్ ఎంఈఓ ప్రమోద, ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల, సింగిల్ విండో చైర్మన్ శ్యాంసుందర్, రూరల్ ఎంఈఓ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగుకు వెంటనే ఎల్‌ఎండి నీటిని విడుదల చేయాలి

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:** యాసంగి నాట్ల కోసం నీటి లభ్యత లేక రైతులు ఆందోళన చెందుతున్నారని, వెంటనే ఎల్ఎండి కాలువ నీటిని విడుదల చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్ ప్రారంభమై నారు మడులు ఎదిగినప్పటికి రైతాంగం నాట్లు వేసుకోవాలంటే నీటి కొరతతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. నీరు విడుదల చేయడం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. హుజురాబాద్ పట్టణ కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం పూర్తయినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేద వారికి వెంటనే కేటాయించాలని, ఇది చేయకుండా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకున్నప్పటికీ, ఉత్సవాలు జరుపుకుంటుంది తప్ప, ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తి స్థాయిలో అమలు చేయడంపై దృష్టి పెట్టకపోవడం సరైంది కాదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే తో కాలం వెళ్లదీసే కార్యక్రమం చేపడుతుందని, దీనిలో సర్వే ఎంటర్ చేయడంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని, దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు వస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చి గెలిచిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్థానిక నియోజకవర్గ ప్రజల సమస్యలపై పోరాడకుండా, ఓట్లేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండకుండా, నిరంతరం బిఆర్ఎస్ పార్టీ, కేటీఆర్, కేసీఆర్ సమస్యలు ఉన్నట్టు, వారి కోసమే పని చేస్తున్నాడూ అనే భావన ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి పెట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన పార్టీ ఎమ్మెల్యే గెలవలేదులే అనే విధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం దృష్టి సారించడం లేదని ఆరోపించారు. సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రానున్న రోజులలో మండల ప్రజా సమస్యలపై పోరాటాలు, ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం హుజూరాబాద్ మండల కార్యదర్శి కొప్పుల శంకర్, కదిరే రమేష్, కొంకట చంద్రయ్య, రాచపల్లి సారయ్య, దొడ్డ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.





# మావోయిస్టు అగ్రనేత ప్రభాకర్‌రావు అరెస్టు

మొదటి పేజీ తరువాయి..


ఈయన గత 40 సంవత్సరాలుగా మావోయిస్టు ఉద్యమంలో వివిధ హోదాల్లో పనిచేశాడు. ఆంధ్ర, తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్‌తో పాటు అనేక రాష్ట్రాల్లో ఇతనిపై పలు కేసులు ఉన్నాయి. 1984లో నక్సల్స్ ఉద్యమంలో చేరి గత 40 యేండ్లుగా చురుగ్గా పనిచేస్తున్నాడు. ఇతని స్వగ్రామం తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా, బీర్పూరు గ్రామం కాగా ఈయన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు గణపతికి బంధువు. మావోయిస్టు సభ్యులు బసవరాజు, రామచంద్రారెడ్డి, దేవ్‌జీ, మల్లారెడ్డి తదితరులతో మంచి సన్నిహితం ఉంది.



ఇతని భార్య మావోయిస్టు ఉద్యమంలోనే ఉండి ప్రస్తుతం డివిజన్ కమిటీ మెంబర్‌గా రావుఘడ్ ఏరియా కమిటీ ఇంచార్జ్‌గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం మోపాస్ మొబైల్ పొలిటికల్ స్కూల్ ఇంచార్జ్‌గా ఛత్తీస్‌ఘడ్‌లోని దండకారణ్యంలో పనిచేస్తున్నాడు. మావోయిస్టు అగ్రనేత ప్రభాకర్‌రావు అరెస్టును బస్తర్ రేంజ్ డిఐజీ సుందర్‌రాజ్ అరెస్టును ధృవీకరించారు. ప్రభాకర్‌రావు అరెస్టుపై మీడియా సమావేశంలో ఆయన పలు విషయాలు వెల్లడించారు. బస్తర్ డివిజన్ పరిధిలో మావోయిస్టులపై భద్రతా బలగాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, ఈ ఏడాది ఇప్పటి వరకు 884 మంది మావోయిస్టులను అరెస్టు చేశామని అన్నారు. మావోయిస్టు అగ్రనేత ప్రభాకర్‌రావు అరెస్టు పోలీసుల విజయవంతంగా పేర్కొన్నారు. ఇతనిపై పలు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో కేసులు ఉన్నాయని, ఇతని తలపై రూ.25లక్షల రివార్డు ఉందని అన్నారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో ఈయనను విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు.

**మావోయిస్టు అగ్రనేత ఆర్కేస్థూపం ధ్వంసం ...** మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు అక్కిరాజు హరగోపాల్ అలియాస్ ఆర్కే స్థూపాన్ని భద్రతా బలగాలు ధ్వంసం చేసాయి. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా కోమటివల్లి గ్రామంలో మావోయిస్టు అగ్రనేత ఆర్కే స్మారకస్థూపాన్ని మావోయిస్టులు నిర్మించారు. ఈ స్థూపాన్ని సోమవారం భద్రతా బలగాలు మందుపాతర అమర్చి 62 అడుగుల స్థూపాన్ని ధ్వంసం చేశారు.

**ఇన్‌ఫార్మర్‌నెపంతో యువకుడు హత్య ...** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు మరోసారి హింసాత్మక ఘటనకు పాల్పడ్డారు. పోలీసు ఇన్‌ఫార్మర్ నెపంతో ఆదివాసీ యువకుడిని హత్య చేశారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మందులూరి పోలీసు స్టేషన్ పరిధిలోని కంవనార్ గ్రామానికి చెందిన ముకేష్ హేమ్లాను శనివారం మధ్యాహ్నం అపహరించారు. అనంతరం సోమవారం ఆ యువకుడిని హతమార్చినట్లు మావోయిస్టు పార్టీ గంగలూరి ఏరియా కమిటీ ప్రకటించింది.



# కేసు నమోదు చేస్తారనే భయంతో ఉరివేసుకొని వ్యక్తి మృతి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



జంతువుల వేట కోసం తనతో పాటు తీసుకువెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు కరెంటు షాక్ కు గురై మృతి చెందగా తనపై కేసు నమోదు చేస్తారేమోనని భయంతో మనోవేదనకు గురై ఉరివేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి గ్రామమైన రాజేశ్వరరావు పేటలో చోటు చేసుకుంది. ఎస్సై అనిల్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 21 న జంగిటి చిన్న నర్సయ్య అనే వ్యక్తి అడవి జంతువుల వేట కోసం అదే గ్రామానికి చెందిన జంగిటి నవీన్ ను తనకు తోడుగా వేట కోసం తీసుకువెళ్లాడు. రాజేశ్వరరావుపేట గ్రామ శివారులోకి వెళ్ళగా అప్పటికే వేట కోసమని చిన్న నర్సయ్య ఫెన్సింగ్ తీగకు కరెంట్ షాక్ పెట్టగా అది తగిలి జంగిటి నవీన్ అక్కడికక్కడే మరణించాడు. దీంతో జంగిటి చిన్న నర్సయ్య పై నవీన్ భార్య పోలీసులకు ఫిర్యాదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. దీంతో తనపై కేసు నమోదు కావడంతో మనోవేదనకు గురై రెండు రోజులుగా ఇంటికి రాలేదు. రాజేశ్వరరావు పేట గ్రామ శివారులో తన పొలం దగ్గర గల సంఘ గంగారం పొలంలోని మామిడి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని భార్య అయిన జంగిటి పుష్ప ఫిర్యాదు ఇవ్వగా ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దీంతో గ్రామంలో అనుకోకుండా ఒకరు, భయంతో మరొకరు ఒకరి వెంట ఒకరు మరణించడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుగుకున్నాయి.

## భూమి సాగును అడ్డుకున్న వ్యక్తి అరెస్టు

చందుర్తి డిసెంబరు 23 ప్రభాతవార్త :

వ్యవసాయ భూమి సాగు అడ్డుకోవడమే కాకుండా సాగు చేస్తే చంపుతానని బెదిరించిన వ్యక్తిని సోమవారం అరెస్టు చేసినట్లు చందుర్తి ఎస్సై బొమ్మనవేని అంజయ్య తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని అనంతపల్లి గ్రామానికి చెందిన సలేంద్రగంగయ్య, గంగవ్వలు కలిసి ఇదే గ్రామానికి చెంది నసిందరవేణి నారాయణను, సత్తవ్వ, అతని కుమారుడు శ్రీధర్ సలేంద్ర మల్లయ్య వద్ద కొనుగోలు చేసిన 1.35 ఎకరాలను సాగు చేస్తుండగా అడ్డుగా వెళ్లి సలేంద్రగంగయ్య బెదిరిస్తున్నాడని నారాయణ ఫిర్యాదు మేరకు. బెదిరించిన వ్యక్తిని సోమవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై అంజయ్య తెలిపారు.

## జాతీయ రైతు దినోత్సవం

ధర్మారం ప్రభాత వార్త :



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలంలో రోజు జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని ధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో, ఎర్రగుంటపల్లి లోని పొలాల వద్ద ఉన్న రైతులను ఘనంగా సన్మానించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతులే నిజమైన హీరోలు అని తెలియజేస్తూ వారికి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ లయన్ పి.మునిందర్ రెడ్డి, సెక్రటరీ ముజాయిద్, ట్రెజరర్ కట్ల రమేష్,నాడెం. శ్రీనివాస్ ,లయన్ సభ్యులు మల్లేశం,రైతులు జీళ్ల కనకయ్య,మేడవేని చిన్నయ్య, గాజుల చంద్రయ్య, ఒడ్నాల రాజయ్య,రాంరెడ్డి,సతీష్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో సోమవారం పెగడపల్లి ఎస్సై రవికిరణ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మూఢనమ్మకాలు,సైబర్ క్రైమ్, సామాజిక రుగ్మతలు, ట్రాఫిక్ నియమాలు, నూతన చట్టాల గురించి అవగాహన కార్యక్రమం పోలీస్ కళాబృందం చే అవగాహన విద్యార్థులకు కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రవికిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలపై తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై సి.హెచ్ రవికిరణ్ , కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారి మీనాక్షి, కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి, పోలీస్ కళాబృంద సభ్యులు,పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం కార్యవర్గం ఎన్నిక

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో శ్రీ మల్లికార్జున యాదవ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జక్కుల రాజుమల్లు, ఉపాధ్యక్షులుగా రాపాక రాజుమల్లు, కోశాధికారి జక్కుల మొండయ్య, కార్యవర్గ సభ్యులుగా పూదరి స్వామి,జక్కుల కొమురయ్య,దాసరి శ్రీనివాస్,దాసరి తిరుపతి,సబ్బిన వేణి లింగయ్య లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు నూతన కార్యవర్గానికి సంఘ సభ్యులు,ఇతరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ధర్మపురి క్షేత్రానికి చేరిన శ్రీరామ పాదుకలు


ధర్మపురి ప్రభాతవార్త:



రామరాజ్యం ట్రస్ట్ నిర్వాహకులు బంగారు శ్రీరామ పాదుకలను హైదరాబాదు నుండి అయోధ్య వరకు తీసుకు వెళ్తుండగా సోమవారం ధర్మపురి క్షేత్రానికి పాదుకలతో చేరుకున్నారు.సాయంత్రం వేళలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి పాదులను తీసుకువెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు .దర్శనం అనంతరం నిర్మల్ మీదుగా అయోధ్యకు వెళ్లి, శ్రీరామున్ని దర్శనం చేసుకుంటామని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్ , రామరాజ్యం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, చిలుకూరి బాలాజీ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ గ్రామంలో గండె వెంకటేష్ కన్నె స్వామి స్వగృహంలో ఆదివారం రోజు న అయ్యప్ప స్వామి పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వాములు గండె వేణు, గంధం పరంధాములు ,అల్లాడి వెంకన్న ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు అయ్యప్ప స్వాములు స్వామివారి పాటలతో ఆటలాడుతూ పాడారు అనంతరం పడి పై జ్యోతి ప్రజ్వలన చేసి స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్వామివారిని వేడుకున్నారు. అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో దీక్షా పరులు, స్థానికులు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

## గోడను ఢీకొట్టి బొల్తాపడిన ట్రాక్టర్‌ట్రాలీ

### - రోడ్డుపనుల్లో పనిచేస్తున్న ట్రాక్టర్

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న రోడ్డు డ్రైనేజీ పనుల్లో ఉపయోగిస్తున్న ట్రాక్టర్ అనుభవం లేని డ్రైవర్ నిర్వాకంతో సోమవారం పట్టణంలోని 7వ వార్డులో జరుగుతున్న పనుల్లో ఉపయోగిస్తున్న అదుపుతప్పి పక్కనే ఉన్న ఇంటిగోడపై పడటంతో గోడ ధ్వంసమైంది. మున్సిపాలిటీలో జరుగుతున్న రోడ్డు డ్రైనేజీ పనుల్లో పలు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఇలాంటి సంఘటనలు జరుగటం విశేషం. అదేవిధంగా కాంట్రాక్టర్, సూపర్‌వైజర్ నిర్లక్ష్యంతో పనులు జరుగుతున్నాయని పలువురు ఫిర్యాదులు చేసిన విషయం తెలిసిందే, ఇదిలా ఉండగా కంకర సిమెంట్ మిక్సర్ తీసుకొస్తున్న ట్రాక్టర్ బోల్తాపడి ట్రాలీ చిందం లింగయ్య ఇంటిగోడను ఢీకొట్టి ధ్వంసం చేయటంపట్ల జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని బాధితుడు డిమాండ్ చేశాడు.

### మైనర్ బాలుడు పై అత్యాచారం చేసిన సంఘటనలో

## నిందితుడికి 20 సంవత్సరాలు జైలు శిక్ష

### - 2000 రూపాయల జరిమానా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మైనర్ బాలుడిపై అత్యాచారం కేసులో నిందితుడు అయన గోగుల సాయికుమార్‌కు జగిత్యాల ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. అంతేకాకుండా రూ.2000/ జరిమానా కూడా విధించింది. నిందితుడు గోగుల సాయికుమార్, సిరిపూర్ గ్రామానికి చెందిన మైనర్ బాలుడిని మామిడికాయలు తెచ్చుకుందామని చెప్పి గ్రామ శివారులోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఈ ఘటనపై అప్పటి మల్లాపూర్ ఎస్సై డి. పృథ్వీధర్ కేసు నమోదు చేశారు.అప్పటి మెట్పల్లి సి.ఐ ఎం. రవికుమార్ నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.కేసు విచారణలో సాక్ష్యులను, శాస్త్రీయ ఆధారాలను సేకరించి కోర్టులో ప్రవేశపెట్టారు. జగిత్యాల ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు జడ్జి శ్రీమతి నీలిమ గారు ఈ కేసు విచారణ చేపట్టి, నిందితుడిని దోషిగా తేల్చి శిక్ష విధించారు.ఈ కేసును సమర్థంగా నిర్వహించిన అప్పటి ఎస్సై పృద్వీధర్, మెట్పల్లి సీఐ ఎం. రవికుమార్‌ను,కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టి విచారణను నడిపించిన కోర్టు కానిస్టేబుల్ రంజిత్ జిల్లా శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు.

## అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యురాలు అరెస్ట్

### 31 తులాల బంగారం స్వాధీనం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పాత బస్టాండ్ లో జరిగిన చోరిలో పాల్గొన్న అంతర్రాష్ట్ర ముఠా సభ్యురాలుని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రఘు చందర్ తెలిపారు. జగిత్యాల డిఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో డిఎస్పీ రఘుచందర్ ప్రెస్ మీట్ మాట్లాడుతు వారం రోజుల క్రితం జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ లో జరిగిన చోరీ కేసులో 37 తులాల బంగారం దొంగతనం జరుగగా నేరస్తులను 4 గురు మహారాష్ట్రలోని నాగపూర్ చెందిన వారుగా గుర్తించి అందులో ఒకరిని అరెస్ట్ చేశామని మిగితా ముగ్గురు నేరస్తులు పరారి లో ఉన్నారని తెలిపారు. ముఠాలోని సభ్యురాలు నుండి 37 తులాల బంగారం కు గాను 31 తులాల బంగారం రికవరి చేశామని మిగితా 7 తులాల బంగారం, ముగ్గురు నేరస్థులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

# ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ రామగుండం 3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం జి.యం.కార్యాలయంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఆర్.జి.3 జి.యం. నరేంద్ర సుధాకర రావు సింగరేణి పతాకావిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్రీడా ప్రాంగణం ఏరియా లోని వివిధ గనులు, విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రారంభించి తిలకించారు. అంతేకాకుండా సాయంత్రం క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన టువంటి సభా కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్.జి.3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ఇతర అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ తెలంగాణలోనే ముఖ్య భూమిక పోషిస్తుందని, ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తుందని అన్నారు. అంతేకాకుండా పరిసర ప్రాంతాల ప్రజల కోసం అనేక సామాజిక సేవా, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత కోసం వివిధ విభాగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాల నిమిత్తం బొగ్గును వెలికి తీసి సరఫరా చేయడంతో పాటు, థర్మల్, సోలార్ విద్యుత్ కూడా ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందరికి సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఏరియాలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన అధికారులను, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఉత్తమ సేవా సభ్యులకు బహుమతులను అందజేశారు. స్థానిక కళాకారులు జానపద, సినీ గీతాలను ఆలపించారు. అంతేకాకుండా సింగరేణి ఉద్యోగులు, కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, సేవా సభ్యులు జానపద, సినిమా గీతాలపై నృత్యాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. తదుపరి సింగరేణి ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకొని ఏరియాలో మహిళలకు నిర్వహించిన వివిధ ఆటల పోటీల, వెల్ బేబీ షో పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకట రమణ, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, ఎస్వోటుజిఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, అధికారులు పి.శ్రీనివాసులు, వై.విజయశేఖరబాబు, ప్రాజెక్ట్ అధికారులు కె.నాగేశ్వరరావు, జే.రాజశేఖర్, రాజేంద్రకుమార్, సుదర్శనం, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, సేవా సభ్యులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



## ఈత చెట్లు నరికిన వారి పైన తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ ఎస్సై కు ఫిర్యాదు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని చిన్న మెట్ పెల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు ఈత చెట్లను నరికి వేశారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ ఎస్ఐ లక్ష్మణ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల గౌడ సంఘం మండల అధ్యక్షులు బొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, ఏపూరి శ్రీనివాస్ గౌడ్, గొల్లపల్లి రామ గౌడ్, నాయిని శ్రీనివాస్ గౌడ్, బొల్లపెల్లి గౌడ్, దికొండా రాజ నరసయ్య గౌడ్, చిన్న మేట్ పల్లి గౌడ సంఘం అధ్యక్షులు, బండి భూమయ్య, సింగిల్ విండో చైర్మన్, మోతుక్కూరి సత్యం గౌడ్, పడాల హనుమండు, గౌడ్, ఆకుల రాజు, పడల మారుతి గౌడు, సుమారు గౌడ సంఘం సభ్యులు 75 మంది పాల్గొన్నారు.

## అబాకస్‌లో సత్తా చాటిన రైసింగ్ విద్యార్థులు

కోరుట్ల, ప్రభాత వార్త :



పట్టణంలోని రతాల పంప్ లో గల రైసింగ్ హై స్కూల్ విద్యార్థులు అబాకస రాష్ట్రస్థాయి బెస్ లెవెల్ లో 20మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. సీనియర్ లెవల్ 4లో మొదటి ర్యాంక్ మంద గంగోత్రి, రెండవ ర్యాంక్ అబుసాద్ మహేర్, జూనియర్ లెవల్ లో రెండవ ర్యాంక్ మారు శ్రీ హర్ష లు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల కరస్పాండెంట్ కుడేల్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా విద్యార్థులు ఇంతటి విజయాన్ని సాధించడం సంతోషంగా ఉందని దీనితో మా పై మా ఉపాధ్యాయులపై మరింత భాద్యత పెరిగిందని రాబోయే రోజుల్లో మరిన్ని ర్యాంకులు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతామని ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుచు విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ కుడేల లిఖిత, డైరెక్టర్లు చిప్ప మోహన్, షహనాజ్ బేగం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా పీవీ వర్ధంతి

కోరుట్ల టౌన్ ప్రభాత వార్త :



భారతదేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలి తెలుగు ప్రధాని పీవీ నరసింహారావు అని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి నుండి అప్పటి యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం దేశంలోని బంగారాన్ని సైతం విదేశీ బ్యాంకుల్లో కుదవ పెట్టగా ఆ పరిస్థితుల నుండిదేశాన్ని గట్టెక్కించిన గొప్ప మహానుభావుడు పీవీ నరసింహారావు అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి స్వగృహంలో మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు వర్ధంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుభాషా కోవిదుడు దేశ ఆర్థిక రంగ సంస్కరణలకు ఆద్యుడు అయిన పీవీ నరసింహారావు మన తెలుగువాడు కావడం మనందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరమాండ్ల సత్యనారాయణ, పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత, మ్యాకల నర్సయ్య , మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ఎంబేరి నాగభూషణం, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఏం బేరి సత్యనారాయణ, వాసం అజయ్, తెడ్డు విజయ్, చిట్యాల అశోక్, యూటుబ్ రాజు తదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్‌లో మ్యాథమెటిక్స్ డే వేడుకలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మోడల్ స్కూల్‌లో సోమవారం మ్యాథమెటిక్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలను ప్రిన్సిపల్ అంచ శివకుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు మా ్యథ్స్ రంగోలి, క్విజ్ పోటీ, మెమోరీ టెస్ట్, పై టెస్ట్, మ్యాథ్స్ ఎగ్జిబిషన్ నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## జనసేన పార్టీ(యూత్) మన్నెగూడెం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

భీమారం, ప్రభాతవార్త;



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన ఆర్ ఎం పి డాక్టర్ పడాల గంగాధర్ కొద్దిరోజుల క్రితం అనారోగ్య పడ్డారు. డాక్టర్ గంగాధర్ కు మన్నెగూడెం గ్రామ ప్రజల ఆశీర్వాదంతో రెండోవ జన్మనిచ్చారు. డాక్టర్ వృత్తిలో నీతికి నిలువెత్తు నిదర్శనం, తన జీవితాంతం డాక్టర్ వృత్తినే నమ్ముకొని నాణ్యమైన వైద్యం చేస్తూ ప్రజలకు మంచి పేరు తెచ్చుకున్నాడు. ఈ రోజు 99 అనారోగ్యానికి పాల్పడి ఆరోగ్యంగా ఇంటికి తిరిగి రాగా మన్నెగూడెం ప్రజలు ఆదరించి వారికి తోచినంత వారు అందించారు. హాస్పిటల్ నుండి తిరిగి వచ్చిన డాక్టర్ గంగాధర్ కు జనసేన సభ్యులు ఒక మంచి వ్యక్తికి సహాయం చేయాలన్న ఉద్దేశంతో 8 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సభ్యులు అందె ప్రవీణ్, తెలు రాజకుమార్, చెక్కరికోట నిరంజన్, దువ్వ పవన్ కళ్యాణ్, బొడ్డు మహేష్, పడకంటి శ్రవణ్, సతీష్, దుంపల శివ, బొమ్మకంటి సాయిరాం, చెక్కరికోట నవీన్, బైరా మహేష్, పిల్లి శివకుమార్, పడకంటి రవికిరణ్, మైదాసు రమేష్, తెలు అనిల్, తెలు శ్రీను, బొమ్మ చందు, కథలాపురం విష్ణు, హనుమాండ్ల గణేష్, హనుమాండ్ల మహేష్, బండి ప్రతీప్, అందె అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన మంథని జె కె ఏ షోటోఖాన్ కరాటే క్రీడాకారులు

మంథనిరూరల్ ప్రభాతవార్త :

పెద్దపల్లిలో జిల్లా స్థాయి సి.ఎం. కప్ కరాటే సెలెక్షన్స్ ఆదివారం నిర్వహించారు. మంథని జె కె ఏ షోటోకాన్ కరాటే ఇనిస్ట్రక్టర్ కోంద్ర నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కరాటే పోటీలలో అత్యధిక ప్రతిభను కనబరిచారు. సీనియర్స్ విభాగంలో పైడిపాటి బాబీ వర్మ, బొడ్డేళ్ల ఇంద్రాణి, తంబూరి రోహిత్, గోల్డ్ మెడల్స్, జూనియర్స్ విభాగంలో లో పొట్ల శ్రవణ్ కుమార్, రంగు శ్రీ చరణ్ గోల్డ్ మెడల్స్, క్యాడిట్ విభాగంలో తోట హాసిని, దొంతుల సాయి దివ్య తేజస్విని, బేరా ఆదిత్య తేజ, డుల్గచ్ దేవాన్ష్, గోల్డ్ మెడల్స్, గట్టు నాగచైతన్య, సోలాంకి నివాస్ సిల్వర్ మెడల్స్ గెలుపొందారు. డిసెంబర్ 31 నుండి జనవరి 1,2 తేదీలా వరకు హైదరాబాద్ లో జరగపోయే రాష్ట్ర స్థాయి కరాటే సెలక్షన్స్ కి సెలక్ట్ కావటం జరిగింది. గెలుపొందిన విద్యార్థులను జె కే ఏ సౌత్ జోన్ ఇంచార్జి రాపోలు సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య, పెద్దపల్లి జిల్లా ఏస్. జి. ఫ్ సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్, శంకర్ గౌడ్, పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్స్ అభినందించారు.



# జగిత్యాల ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





పండుగల ద్వారా సంతోషం వెలువిరుస్తుందని, సోదర భావాన్ని పెంపొం దించడం జరుగుతుందని మరియు ఏసుక్రీస్తు శాంతికి చిహ్నమని, సుఖసంతోషాలకు నిలయ మని, వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కడు అనుసరించి సమాజంలో ఉత్సాహంగా ఉల్లాసంగా ముందుకు సాగి ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించాలని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల కృష్ణానగర్ ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ , శివవీధి ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్లో అల్ఫోర్స్ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి క్రిస్మస్ వేడుకల కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వాహకులు తెలిపారు. అంతకుముందు వారు శాంతాక్లాస్ నీ పరిచయం చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రైస్తవులు క్రమం తప్పకుండా వారు ప్రవేశపెట్టినటువంటి బోధనలను పాటించడం చాలా శుభ పరిణామమని తెలియజేస్తూ వారానికి ఒకసారి వారు చేపట్టే టువంటి సామూహిక ప్రార్థనను. లోక సంరక్షణకు చాలా ఉపయోగ పడే విధంగా ఉంటుందని కొనియాడారు. ఏసుక్రీస్తు జన్మించిన విధానం లోకానికే రక్ష లాంటిదని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు తెలిపినటువంటి ఏసుక్రీస్తు జన్మవృత్తాంతం మరియు వారు అలపించిన గేయాలు ఆలోచిపంపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం, తల్లితండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**-జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరి యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు, కలెక్టర్ (లోకల్ బాడి) గౌతమ్ రెడ్డి, కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కా రానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్, గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు, మధు సుధను, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఈనెల 15 నుండి 21 వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో వివిధ విభాగాల్లో ఓల్డ్ స్కూల్లో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఈనెల 27 నుండి జనవరి 5 వరకు హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు బాస్కెట్బాల్ విభాగంలో వి అఖిల్ బి శ్రీరామ్ స్విమ్మింగ్ లో టి అక్షిత్ బాక్సింగ్ లో లోకేష్ లాంగ్ జంప్ లో టి అక్షిత్ ఎంపికయ్యారు ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ చంద్రకళ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ సురేందర్ శ్రీనివాస్ సంజీవయ్య మల్లికార్జున్ సావిత్రి రజిని అభినందించారు

# సమగ్ర శిక్షణ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ అమ్మవారి బోనాల తో ర్యాలీ


జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో గత 14 రోజులు నుండి సమగ్ర శిక్షణ ఉద్యోగులు వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేస్తున్నారుఈ నిరసన సమ్మె లో భాగంగా సోమవారం సమగ్ర శిక్షణ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మహిళలు ఉద్యోగులు బోనాలను ఎత్తుకొని వివిధ వేషధారణలతో డప్పు చప్పుల మధ్య పట్టణ వీధుల గుండా తిరుగుతూ సమగ్ర శిక్షణ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి విద్యా శాఖలో విలీనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరుతూ బోనాల తో ర్యాలీ నిర్వహించారు.



# విద్యార్థిని అభినందించిన జిల్లా విద్యాధికారి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



రాష్ట్ర స్థాయి జాతీయ గణితం టాలెంట్ పరీక్ష లో ఖాజీపురా ప్రభుత్వ ఉన్నత పాఠశాల సఫూర ఫాతిమా పదవ తరగతి విద్యార్థిని మూడవ బహుమతి నగదు రూ.2000 పొందిన పొందింది. ఈ సందర్భంగా సోమవారం జగిత్యాల జిల్లా విద్యా శాఖా కార్యాలయంలో జిల్లా విద్యాశా ఖాధికారి కె.రాము విద్యార్థిని అభినందించారు. అలాగే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.ఏ.రహీమ్, సమీయొద్దీన్, డా.టి.శ్రీనివాస్ , ఖతీబ్ , ఫాయిమ్, రాజ్ కుమార్, అజీజ్ తో పాటు అందరు సిబ్బంది కూడా డీఈవో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# టీఎన్జీఓ కార్యాలయంలో క్రిస్మస్ సంబరాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా టీఎన్జీవోల సంఘం తరఫున జిల్లా అధ్య క్షులు మిర్యాల నా గేందర్ రెడ్డి మరి యు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. టిఎన్జీఓల భవన్ లో ఉద్యోగులందరి సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి శుభా కాంక్షలు తెలియజేసుకుంటూ ముందస్తు క్రిస్మస్ సంబరాలు జరుపు కున్నారు. జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా లోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు, జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలయజేశారు. టీఎన్జీఓ నాయకులు మహమూద్, రవి చంద్ర, శ్రీనివాస్ స్వామి, రాజేశం, సుగుణాకర్, మధుకర్, హరిప్రసాద్, నర్సయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, మమత, శ్రావణి, షైని మాత్యు, స్వప్న, లావణ్య, కవిత, ఉద్యోగులు పాల్గొన్నారు.

**జగిత్యాల వార్త**

# పొలాన్ని,పాడి కేంద్రాన్ని సందర్శించిన ప్రగతి విద్యార్థులు

రాయికల్ ప్రభాతవార్త :



క్షేత్ర పర్యటన మరియు జాతీయ రైతు దినోత్సవం లో భాగంగా, రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి మైతాపూర్ గ్రామంలోని పొలాన్ని, రాయికల్ పట్టణ కేంద్రంలోని కొయ్యడి మహిపాల్ కు చెందిన పాడి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో మైతాపూర్ గ్రామంలో రైతులు, విద్యార్థులకు పంటల సాగు పద్ధతులు, కొత్త సాంకేతిక పద్ధతులు మరియు పాడి పద్ధతులపై ప్రాముఖ్యత గురించి వివరాలు తెలిపారు. విద్యార్థులు రైతులను వ్యవసాయానికి సంబంధించిన కొన్ని ప్రశ్నలు అడిగి జవాబులు తెలుసుకున్నారు. పొలాల్లో సేంద్రీయ ఎరువుల ఉపయోగం, నీటి సంరక్షణ పద్ధతులు, మరియు మెరుగైన సాగు విధానాలపై ఆచరణాత్మక అవగాహన కల్పించారు. అనంతరం కొయ్యడి మహిపాల్ పాడి కేంద్రంలో పశువుల ఆరోగ్య నిర్వహణ, పశుగ్రాసాల పెంపకం, మరియు పాల ఉత్పత్తి తదితర అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాడు. ఈ సందర్శన విద్యార్థులకు ప్రత్యక్షంగా చూసిన అనుభూతి కలిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులలో ప్రత్యక్షంగా చూసిన అనుభూతిని కలిగించవచ్చుని, ఇలాంటి పర్యటన విద్యార్థుల అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నిఖిల్ కుమార్, రైతులు కొయ్యడి మహిపాల్ రెడ్డి, ఏనుగుల అంజన్న, శివ నీతి గంగారెడ్డి, గోవిందుల రాజన్న, మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో ఆదివారం రోజున షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగి ఎడెల్లి గంగారాం ఇళ్లు పూర్తిగా కాళీ పోవడంతో ఆస్తి నష్టం వాటిల్లింది సోమవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి సంఘటన యొక్క వివరాలు అడిగి తెలుసుకున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి వెంట మాజీ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గాజంగి నందయ్య షాహిద్ తదితర నాయకులు ఉన్నారు.

# యూనియన్ బ్యాంకు నూతన శాఖ ప్రారంభోత్సవం

ప్రభాత వార్త భీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలము తుంగుర్ గ్రామం మెన్ రోడ్డు బస్ స్టాండ్ దగ్గర లో యూనియన్ బ్యాంకు బ్రాంచ్ నూతన శాఖ ప్రారంభిస్తునట్టు బ్యాంకు మేనేజర్ రవి కుమార్ తెలియజేశారు. బీర్పూర్ మండలము లో ప్రజల సౌకర్యార్థం బాంక్ సేవలు మారుమూల పల్లెలో ప్రజలకు కూడ అందించాలనే ఉద్దేశంతో ముందుకూ వస్తున్నట్టు బ్యాంకు నూతన శాఖ ను 26 వ తేది గురువారము రోజున ప్రారంభం కానున్నది కావున చుట్టు ప్రక్కల గ్రామప్రజలు బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని బ్యాంక్ మేనేజర్ కోరుతున్నారు. ఇతర ప్రాంతాలలో ఇంతవరకు యూనియన్ బ్యాంక్ సేవలు వినియోగించుకున్న ఖాతాదారులు ఇక నుండీ బీర్పూర్ మండలం లో అందరికి అందుబాటులో సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ప్రజా ప్రతినిధులు, నాయకులు యువకులు ప్రతి ఒక్కరినీ నూతన శాఖ ప్రారంభోత్సవానికి సాదరంగా ఆహ్వానిస్తున్నట్టు తెలియజేశారు.

# సీఎంకు అల్లు అర్జున్ క్షమాపణలు చెప్పాలి

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :



టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసం లో సోమవారం విలేకరుల సమావేశం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ సినీనటుడు అల్లు అర్జున్ వెంటనే సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అని డిమాండ్ చేశారు. తన ఇమేజ్ ను దెబ్బ తిశారంటూ సీఎం వ్యాఖ్యల పై అల్లు అర్జున్ ఏదరు దాడి చేయడం తగదని వ్యాఖ్య నించారు. అస్పత్రి లో చికిత్స పొదుతున్న బాలుడు శ్రీ తేజ్ ను పారామర్శించెందుకు తన లీగల్ టీం ఒప్పుకోలేదని అల్లు అర్జున్ పేర్కొనడం హాస్యపదమన్నారు. రేవతి కుటుంబం పై కనీస సానుభూతి కూడా అయన చూపించ లేదను ఆవేదన వ్యక్తం చేసారు. వెంటనే ఆ కుటుంబనికి తక్షణమే కోటి రూపాయలు చెల్లిచాలని అని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్, నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్, మాజీ ఎంపీటీసీ బోరిగాం మహేష్, కాంగ్రెస్ నాయకులు మామిడి రాజశేఖర్ రెడ్డి, ఇప్పపల్లి గణేష్, బైండ్ల శ్రీకాంత్, తోగిటి నాగరాజు, ఎట్టెం మల్లేష్, సమీర్ సర్కార్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## భూ భారతితో ప్రజలకు మేలు

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త



ప్రభుత్వం కొత్తగా అమల్లోకి తీసుకు వస్తున్న భూ భారతి తో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ధరణి వల్ల భూ సమస్యలు పరిష్కారం కాక లక్షలాది ప్రజలు ఇప్పటికీ ఇబ్బందులు పడుతు న్నారు. ఆ పథకం తో బీ ఆర్ ఎస్ నాయకులకు లబ్ది కలిగిందే తప్ప ప్రజలకు కాదు. ఎంతో విలువైన భూములను ధరణి తో కాజేశారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణిని లోపాలను సమూలంగా మార్చి భూ భారతీ ని అమల్లోకి తెస్తుంది. శనివారం అసెంబ్లీ దీనికి ఆమోద ముద్ర వేయడం సంతోషకరం. 2014 కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు రైతులకు ఎన్నో విధాలుగా ప్రయోజనం కలిగించాయి. ఆ తరువాత పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రైతులు ఇబ్బందులు పడే విధంగా పాలన సాగించింది. ధరణి లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించడం లో పూర్తిగా విఫలమైంది. ప్రజా ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. దీనికి కోరుట్ల నియోజకవర్గ ప్రజలు ఆయనకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## అటవీ భూముల ఆక్రమణ పై కలెక్టర్‌కు పిర్యాదు

మెట్ పల్లి, ప్రభాతవార్త:

మండలం లోని ఆత్మకూర్ గ్రామ రెవిన్యూ పరిధిలో గల అటవీ భూముల ఆక్రమణ పై గ్రామాభివృద్ధి కమిటీ, గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లో కలెక్టర్ సత్యప్రసాద్ కు పిర్యాదు చేసారు. ఈ సందర్భంగా గ్రామ అటవి భూమిని కొందరు అక్రమించుకొని జేసిబి, ట్రాక్టర్లతో రాత్రి వేళలో చదును చేస్తున్నారని, వారిని అడ్డుకుని అటవి భూమిని రక్షించాలని కోరారు. అలాగే అటవి భూమిని ఆక్రమించడం వలన అడవి జంతువులకు, పశువులకు పశుగ్రాసం కరువైందని, సుమారు 400 ఎకరాల అటవి ప్రాంతం కొందరు ద్వసం చేసి ,భూములను ఆక్రమించారని, అటవి భూమికి సరిహద్దు ఏర్పరిచి అటవి శాఖ ద్వారా ట్రెంచ్ కొట్టించి సంరక్షించాలని కోరారు.

## కమ్యూనిస్ట్ సిపియుఎస్ఐ వారోత్సవాలను జయప్రదం చేయండి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

ఈ నెల 25 నుండి 31 వరకు కమ్యూనిస్టు సిపియుఎస్ఐ పార్టీ వారోత్సవాలను, మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు . కమ్యూనిస్టు పార్టీ సి పి యు ఎస్ ఐ దళిత బహుజన శ్రామిక విముక్తి డి బి ఎస్ వి పార్టీ 1997 డిసెంబర్ 25న డాక్టార్ బీఆర్ అంబెడ్కర్ మనుధర్మ శాస్త్రాన్ని దగ్ధం చేసిన రోజున దళిత బహుజన ఆశాజ్యోతి కామ్రేడ్ మారోజు వీరన్న నాయకత్వంలో సి పి యు ఎస్ ఐ, డి బి ఎస్వి ని ఏర్పాటు చేసి నేటికి 26ఏళ్ళు కావస్తున్నదని, ప్రజాస్వామిక విప్లవం కోసం పనిచేస్తున్న క్రమంలో మేరికల్లాంటి విప్లవవీరులు యాదన్న, స్వరూపక్క, కంభల్ ,అనీత, రమేష్ న్న ,రంగన్న ,గోపన్న, శ్రీ ను, మాలతి, కమలక్క, సూర్యమన్న, రమేషన్న, సుధాకర్ ,సునీత ,లక్మణ్, గోరే పరుశరాము లు వీరన్న, ధనసరి సాంబన్న, భీక్షం గుండప్ప, ఇలాఎందరో పార్టీ ఏర్పాటు సమయంలో పోలీసు బూటకపు ఎన్ కౌంటర్లలో అమరులై నారని, దేశంలో అణగారిన కులాలకు రాజ్యాధికారమే అంతిమంగా పోరాడాలని మారోజు వీరన్న నేత్రుత్వంలో పార్టీ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పార్టీ ఆవిర్భావ వారోత్స వాలు, సభలు డిసెంబర్ చివరి వారంలో నిర్వహించేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు వారోత్స వాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు రమేష్ పిలుపునిచ్చారు.

## పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన డ్వాక్రా గ్రూప్ మహిళలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మండలంలోని రెబ్బల్ దేవ్ పల్లి గ్రామానికి చెందిన డ్వాక్రా గ్రూప్ మహిళలు 60 మంది పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. గతంలో పనిచేసిన గ్రామానికి చెందిన సి ఏ మహిళా సంఘాలకు సంబంధించిన తేజ గ్రూప్, మార్గదర్శి గ్రూప్ , శ్రీనిధి కి సంబంధించిన డబ్బులు తామందరం డబ్బులు ప్రతి నెల నెల చెల్లించినా కానీ ఆమె బ్యాంకులో కట్టక సొంతానికి వాడుకుందని ఆరోపించారు. అధికారులు, గ్రూప్ మహిళ సంఘాల సమక్షంలో డబ్బులు కడతానని ఒప్పుకొని 9 నెలలు గడుస్తున్న ఇంతవరకు డబ్బులు కట్టడం లేదని బాధితులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు విచారణ జరిపి ఆమె వాడుకున్న డబ్బులు రికవరీ చేసి తిరిగి బ్యాంకులో కట్టే విధంగా చూడాలని మహిళలు జిల్లా అధికారులను, పోలీసులను కోరుతున్నారు .

## ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు రవీంద్రాచారి

ఓదెల ప్రభాత వార్త :



అమరజీవి పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణం లో డిసెంబర్ 28 ,29 . రెండు రోజులపాటు జరిగే 6 వ,ప్రపంచ తెలుగు రచయితల మహాస భలకు ప్రతినిధిగా ఓదెల మండల కేంద్రం చెందిన యువ కవి చిత్రకారులు గవర్నర్ అవార్డు గ్రహీత బ్రా హ్మండ్లపల్లి రవీంద్ర చారి రెండు రోజులు విజయవాడలో జరిగే ప్రపంచ తెలుగు రచయితల మహాసభల నిర్వాహకుల నుండి ఆహ్వానం అందినట్టు రవీంద్ర చారి తెలిపారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే మహాసభలు రెండు రాష్ట్రాల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల,దేశాల నుండి కవులు కవయిత్రులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

## అయ్యప్ప ఆలయంలో స్వాములకు భిక్ష అన్న ప్రసాదం ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్ట ణము లోని అయ్య ప్ప ఆలయంలో కు టుంబ సమేతంగా అయ్యప్పస్వామి ద ర్శించుకొని పూజలో పాల్గొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధర్మపురి శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామి కూడా పాల్గొన్నారు పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొని అనంతరం అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేసిన భిక్ష అన్న ప్రసాదం అందజేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామి

# మెట్‌పల్లి వార్త



## మల్లన్న జాతర ఉత్సవంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్, ప్రభాతవార్త:



కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున (మల్లన్న )స్వామి జాతర ఉత్స వాలుఈరోజు ఘనంగా నిర్వహించారు ఈ ఉత్స వాలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ వేద పండితులు జువ్వాడి కృష్ణారావుకు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు గ్రామ ప్రజలు జువ్వాడి కృష్ణారావును శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి అంతడుపుల నర్స య్య చల్ల లింగన్న నందు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లి శేఖర్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మానవతను చాటుకున్న చంద్రసేన యూత్ సభ్యులు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :



నిరుపేద కుటుంబానికి ఆసరాగా చంద్రసేన యూత్ సభ్యులు :21 వార్డ్ సంబందించిన ఒక పేద కుటుంబంలో ఆ ఇంటి పెద్ద మరణించగా వారి దహన సంస్కరణలు చేసే క్రమంలో చంద్రసేన యూత్ సభ్యులు ముందుకు వచ్చి తమ వంతు సహాయంగా 12,500 రూపాయలు ఇచ్చి వారికి, వారి కుటుంబానికి భరోసాగా ఉంటామని హామీ ఇచ్చి మానవత్వన్ని చాటు కున్నారు.. ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు జెట్టి లక్ష్మణ్, బొడ్ల ఆనంద్, పింజారి హరీష్, ఇలియాస్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## పి వి నరసింహారావు చిత్రపటానికి ఘన నివాళులు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త

పట్టణంలోని జువ్వాడి భవన్లో జువ్వాడి నర్సింగరావు గారి జువ్వాడి కృష్ణా రావు ఆదేశాలమేరకు భారత రత్న పి వి నరసింహా రావ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మెట్ పెల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ఆధ్వర్యంలో పి వి నరసింహా రావ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అలాగే రేడు నిమిషాల మోనం పాటిం చడం జరిగింది. అనంతరం జెట్టి లింగం మాట్లాడుతూ పి వి నరసింహా రావ్ ఆర్థిక సంస్కరణలకు ఉత్తమిచి మన దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన తెలంగాణ ముద్దు బిడ్డ బహుభాషా కోవిదుడు మాజీ ప్రధానమంత్రి పి వి నరసింహారావు అని ఆయన కొనియాడారు ఈకార్యక్రమంలో మెట్ పెల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిప్పి రెడ్డి అంజిరెడ్డి కౌఆప్షన్ సభ్యులు మార్గం గంగాధర్ పాన్నల మాధవ రెడ్డి పొన్నాల ఎల్లెస్ ముకిం షేక్ మొహ మ్మద్ జజల రాజగోపాల్ భూమెష శ్రీధర్. సుంకే ప్రసాద్ రవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**-సంస్కృత సారధి చైర్మన్ వెన్నెల గద్దర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి కళాజాతతో అవగాహన కల్పించాలని తెలంగాణ సంస్క ృతి సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ లో సాంస్క ృతిక సారధి కళాకారుల సమీక్ష సమావేశం పాల్గొన్న సారధి చైర్మన్ డాక్టర్ జి వి వెన్నెల గద్దర్ నిర్వహించారు .సాంస్క ృతిక సారధి చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సాంస్క ృతిక సారధి పనిచేస్తుందని అందులో కళాకారులు చురుకుగా పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు కళాకారుల జీతాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రతినెల 10వ తారీఖు లోపు జీతాలు వేసే బాధ్యత నేను తీసుకుంటున్నానని అన్నారు. సారధిలో పనిచేస్తూ చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునే దిశగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు .సారధిలో పనిచేస్తున్న పురుష కళాకారులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కొనసాగించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ప్రతి జిల్లాకు వెహికల్ సౌకర్యం అదేవిధంగా సౌండ్ సౌకర్యం కల్పించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.ప్రతి సంవత్సరం సాంస్క ృతిక సారధిలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు స్త్రీ మరియు పురుషులకు రెండు అవార్డులు సారధి నుండి



ఇవ్వడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఉద్యోగుల సాధారణ బదిలీలు 15 రోజుల్లో చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్క ృతిక సారధి కళాకారులు జిల్లా టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి టీం లీడర్ పొత్తూరి రాజు తదితరులు పాల్గొన్నారు





## ఓట్లను తొలగించడం సరికాదు

**- 82 ఓట్లు తొలగించడం పట్ల నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నేతలు**

తంగళ్ళపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు కస్బే కట్కూర్ గ్రామంలో 82 ఓట్లను తొలగించడం పట్ల మండల బిఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,మాజీ సర్పంచ్ వేణుగోపాల్ రావు లు మాట్లాడుతూ కస్బే కట్కూర్ గ్రామంలో 82 ఓట్లను తొలగించడానికి కుట్రలు జరుగుతున్నాయంటూ ఆరోపించారు.ఓట్లను అక్రమంగా తీసివేసే కుట్రకు కొందరు నాయకులు పునుకున్నారని అన్నారు.ఈ విషయమై ఆర్డీఓ,తహసీల్దార్ దగ్గరికి వెళ్ళినా పట్టించుకోవడం లేదు అని అన్నారు.ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నడుచుకోవడం మంచిది కాదు అని అన్నారు.ఓటు తీసివేయాలంటే ఇంటి సభ్యులు ఫాం 7 ఇస్తే తీసివేయడానికి వీలుంటుంది కానీ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఒక బీఎల్ఓ నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉంది అని అన్నారు. ఓట్ల తొలగింపుపై న్యాయపరంగా పోరాడుతాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజాబింకర్ రాజన్న,వలకొండ వేణు గోపాల్ రావ్,మాట్ల మధు,అమర్ రావ్,జీవన్,శ్రీపాల్ రెడ్డి,సురేందర్ రెడ్డి,రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు ప్రోత్సాహకం

**-మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



జాతీయస్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు ప్రోత్సహకాలు అందిస్తున్నట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ అన్నారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో త్రో బాల్ ఆటలో జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారులు జాతీయస్థాయిలో ఆడటానికి ఎంపికైన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి దాదాపు 40 వేల విలువ చేసే క్రీడా సామాగ్రైన షూలు మరియు ఆటకు సంబంధించిన డ్రెస్సులు అందించినట్లు తెలిపారు. క్రీడాకారుల ప్రయాణ ఖర్చుల నిమిత్తం సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి రూ. 10 వేలు అందించడం పంపిణీ చేశారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అన్ని రకాలుగా క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందజేసిన నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు తో పాటు పలువు నాయకులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగ ప్రారంభమైన లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

తంగళ్ళపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కన్నుల పండువగ ప్రారంభమయ్యాయి.లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలు నమిలికొండ రమణాచార్య పర్యవేక్షణలో విశ్వక్సేన, పుణ్యాహవాచనము,దీక్షా స్వీకరణ, కంకణ ధారణ, యాగశాలలో చతుస్థానార్చన,అఖండ దీపస్తాపన, అగ్ని ప్రతిష్ట హోమాలు,నిత్య పూర్ణాహుతి, బలిహరణం కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి.ఇందులో భక్తులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ మంగళవారం రోజున లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం,బుధవారం రోజున వాహన శివ,ఏకాంత సేవతో ఈ బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.ఈ బ్రహ్మోత్సవ వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకోవాలని కోరారు.

## ఘనంగా కాలభైరవ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పట్టణంలోని గాంధీనగర్ రుక్మిణి విఠలేశ్వర భక్తాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ కాళ భైరవ స్వామి వారిని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మార్గశిర మాస బహుళ ఆష్టమి శ్రీ కాళ భైరవ స్వామి జయంతి సందర్భంగా శ్రీ భక్తాంజనేయ రుక్మిణివిఠలేశ్వర కాలభైరవ స్వామి దేవస్థానం ఉదయం గం.6:30 ని.ల నుండి 900 వరకు స్వామివారికి జలాభిషేకము ,అనంతరం 9 గంటల నుండి 10 గంటల వరకు స్వామివారికి యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం 10:00 నుండి గంటలకు శ్రీ కాళ భైరవ స్వామి వారి ఉత్సవమూర్తిని పల్లకీ లో పుర వీధుల గుండా ఊరేగింపు చేసి 11:30 నుండి స్వామివారికి అష్టోత్తర శతనామావళి పూజ మరియు హారతి చేయడం జరిగింది. భక్తులకు అన్న ప్రసాధ వితరణ చేయడమైనది. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడేపు రవీందర్,మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్ , కౌన్సిలర్ దార్నం అరుణ, ఆలయ అద్యక్షులు వడ్లకొండ ఆనందం, కార్యదర్శి కుడిక్యాల శంకర్ , సహాయ కార్య దర్శి పత్తిపాక వేణుగోపాల్ , కోశాధికారి కొమాకుల ఆంజనేయులు , పరుశురాం గారు, పంతం రవి, కోడం నారాయణ , తడుక విశ్వనాథం, ఆంకారపు జ్ఞానోభ , అంకారపు కృష్ణహరి, గెంట్యాల గోపి , తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

సిరిసిల్ల టౌన్ ప్రభాత వా ర్త:



రబీ 2022-23 టెండర్ డెలివరీస్ ను ఈ నెల 31 వ తేదీలోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా లోని రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మిల్లుల వారీగా పెండింగ్ డెలివరీస్ మాట్లాడారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీ పి. వసంత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, డిప్యూటీ తహసీల్దార్లు (సివిల్ సప్లయ్) నవీన్ కుమార్, రవీందర్ తదితరులు ఉన్నారు.

## అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం ప్రజా వాణిలో కలెక్టర్ 142 దరఖా స్తులను స్వీకరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ముందస్తు క్రిస్మస్ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఓ. ఎస్. డి. శ్రీ. సర్వర్ మియా ముందస్తు క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ఆర్. డి.ఓ ఉపేందర్ రెడ్డి , క్రిస్టియన్ పాస్టర్ లు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ న్యాయవాదులుగా ఇద్దరు నియామకం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనికి చెందిన ఇద్దరు న్యాయవాదులను ప్రభుత్వ న్యాయవాదులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ న్యాయ కార్యదర్శి రెండ్ల తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. గోదావరిఖని బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది భాగవుల శంతన్ కుమార్‌ను గోదావరిఖని అదనపు జిల్లా న్యాయస్థానం, లేబర్, ఇండ్రస్టీయల్ ట్రిబ్యునల్ కోర్టుకు అదనపు గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమించారు. అదేవిధంగా గోదావరిఖని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు (మున్సిఫ్) న్యాయస్థానాల అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా గోదావరిఖని న్యాయవాది కొండు సౌజన్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈమె ఈ పదవీలో మూడు ఏళ్ల పాటు కొనసాగనున్నారు.

# ఎస్ఎస్ఏల సమ్మె ఉధృతం

**విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న వైనం**
**ఎస్ఎస్ ఏ ఉద్యోగుల నిరవధిక సమ్మె**
**పూర్తి గాని విద్యార్థుల సిలబస్ ఆగిన ఆధార అప్డేట్**
**ఆన్లైన్ హాజరు నమోదు**
**ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు దీక్షలు,**
**బోనాలతో ఊరేగింపు నేడు భిక్షాటన**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షణ ఉద్యోగులు కేజీబీవీలు పనిచేసే బోధన బోధనేతర సిబ్బందితోపాటు ఇతర శాఖలో పనిచేస్తున్న ఎస్ఎస్ ఏ ఉద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం వారి సమస్యలు పరిష్కరించకపోవడంతో నిరవధిక సమ్మె చేస్తుండడంతో విద్యార్థుల సిలబస్ పూర్తికాక పోవడంతో పాటు ఆధార్ నమోదు ఆన్లైన్ ప్రక్రియ ఆగిపోవడంతో ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో అవసరం నిమిత్తం వస్తున్న ప్రజలు ఫిర్యాదుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేజీబీవీల్లో పనిచేసే బోధన, బోధనేత రసిబ్బంది విధులు బహిష్కరించడంతో కేజీబీవీ లలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారువిద్యార్థు ప్రధానంగా సమగ్ర శి క్షఉద్యోగులు సమ్మెకు దిగడంతో ఈ సమస్యలు ఉ త్పన్నమవుతున్నాయి. ఈనెల 10 నుంచి సమగ్ర శి క్షఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టడంతో కేజీబీవీ ఉద్యోగులు పూర్తిస్థాయిలో పాల్గొంటున్నారు. ఇ ప్పటికే పదో తరగతితో పాటు, ఇంటర్మీడియెట్ సి లబస్ పూర్తిస్థాయిలో కాలేదు. ఉద్యోగులు త మసర్వీసును క్రమబద్ధీకరించాలని, మినిమమ్ టైమ్ స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్లతో సమ్మె చేస్తు న్నారు. జిల్లాలో సుమారు 360 మంది సమగ్ర శి క్షఅభియాన్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. వీరందరూ సమ్మెలో పాల్గొనడంతో విద్యార్థుల తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులుఆందోళన వ్యక్తం చేస్తున్నారు తప్పనిసరి ఉన్న పనులను మాత్రం చేస్తున్నప్పటికీ బోధనపై వేటు పడుతోంది. కేజీబీవీల్లో పనిచేస్తు న్నవీరంతా విధులు బహిష్కరించడంతో ఆయా పా ఠశాలల్లో చదువు ఆగిపోయింది. పదో తరగతి, ఇం టర్ విద్యార్థులకు సిలబస్ చివరి దశలో ఉన్నాయి. సిలబస్ మిగిలి ఉండటం విద్యార్థులు, తల్లిదండ్రు లు ఆందోళన చెందుతున్నారు. మార్చిలో పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సమ్మెతో విద్యార్థు లకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉంది. ఉన్నతాధి కారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపా లని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆగిన ఆన్లైన్ హాజరు నమోదు... ప్రస్తుతం పలు పాఠశాలల్లో ఆన్లైన్ హాజరు నమో దుతోపాటు, ఆన్లైన్ ఆధార్ ప్రక్రియ నమోదు ఆగిపోయాయి. ఇవన్నీ సమగ్ర శిక్ష ఉద్యోగులే చేయాల్సి ఉంటుంది. వీరంతా సమ్మెలో ఉండటం సమస్య పరిష్కరించే వరకుఉద్యమం చేపడతాం. డిమాం డ్లను పరిష్కరించేలా చూడాలి. ప్రభుత్వం ఇచ్చి నహామీలను నెరవేర్చాలి. త ప్ప నిసరి పరిస్థితుల్లోనే ఆందోళన చేస్తున్నాం. మా డిమాండ్లను నెరవేర్చాలి కేజీబీవీ ల లో పనిచేసే ఉద్యోగులు పేర్కొంటున్నారు జగిత్యాల జిల్లాలో కేజీబీవీలుసిబ్బంది బోధన సిబ్బంది బోధనేతర సిబ్బంది, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లలో మండల ఆఫీసులలో స్కూల్ కాంప్లెక్స్ లలో మోడల్ స్కూల్ ల, వసతి గృహాలలో తదితర శాఖలలో 574 మంది బోధన బోధనేతర ఇతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు ఆన్లైన్ ప్రక్రియ స్తంభించిపోతున్నాయి. కంప్యూటర్ ఆ పరేటర్గా, ఏపీవోలుగా, సాంకేతిక ఉద్యోగులుగా, మేనేజర్గా సిబ్బంది ఉంటారు.

మండలస్థాయిలో ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డాటాఎంట్రీ ఆపరేటర్లు, స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో రిసోర్స్ పర్సన్లు, పీఈటీలు, ప్రత్యేకాధికారులు ఉంటారు. వీరంతా సమ్మె చేయడంతో పనులన్నీ నిలిచిపోతున్నాయి.సమగ్ర శిక్ష ఉపాధ్యాయులు సమ్మెలో ఉండటంతో కొం తఇబ్బందికరంగా మారింది. కొంత మంది సమ్మెలో ఉన్నా కొందరు విధులకు వచ్చి వెళ్తున్నారు. ఆధార్ అప్డేట్ ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా చూడాలని బోధనకు సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు డిమాండ్లు తక్షణమే అమలు చేయాలి ఆర్డీవో కార్యాలయం ఎదుట సమ్మె చేస్తు న్నసమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల ప్రధా నడిమాండ్లు.... .. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి. ప్రభుత్వ నియామకాల్లో వెయిటేజీ కల్పించాలి. .. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.20 ల క్షలు, ఆరోగ్యబీమా రూ.10 లక్షలు కల్పిం చాలి. పీటీఐలకు మిగతా ఎస్ఎస్ఏ ఉద్యోగు లవలే రూ.12 వేల వేతనం ఇవ్వాలి. .. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలి. .. 61 ఏళ్లు నిండిన ఉద్యోగులకు రూ.20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి. .. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. .. ఈఎంగేజ్ విధానం తొలగించాలి అను డిమాండ్లతో లో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బంది ఇతర శాఖలో పనిచేస్తున్న వారిని విద్యాశాఖలో విలీనియం చేసి రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నారు సుమారు వీరు 15 సంవత్సరాల నుండి 18 సంవత్స రాలుగా విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాలలో ఎస్ఎస్ ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశారని వేరే రాష్ట్రాలలో పే స్కేలు ఇస్తూ ఉన్నారని మధ్యప్రదేశ్ అస్సాం ఒరిస్సా రాష్ట్రాలలో రెగ్యులరైజ్ చేశారని తెలంగాణ రాష్ట్రంలో కూడా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి సమ్మె చేస్తున్న కేజీబీవీ బోధన, బోధనే తర సిబ్బంది సమస్యను ప్రభుత్వం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారుఇతర రాష్ట్రాల వలే రెగ్యులరైజ్ చేయాలి బర్ల నారాయణ ఎస్ఎస్ఏ జగిత్యాల జిల్లా అధ్యక్షులుసమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల డిమాండ్లను వెంటనే తీర్చాలని వారి యొక్క ఉద్యోగాలను వెంటనే క్రమబద్ధీకరణ చేసి సమాజంలో ఉన్నటువంటి ఇతర ప్రభుత్వ ఉద్యోగుల వలె గౌరవ వేతనాన్ని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుగత 15 రోజుల నుండి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు తమ న్యాయబద్ధమైన డిమాండ్లను నెరవేర్చుకోవడానికి కోసం తెలంగాణలోని 33 జిల్లా కేంద్రాలలో ఆయా జిల్లాలకు చెందినటువంటి సమగ్ర శిక్ష అభియాన్ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తున్నా కానీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తకుండా ఉండడం శోచనీయమని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో వరంగల్ సభలో పాల్గొన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో మీ ఉద్యోగాలను క్రమబద్ధీకరించి మీకు గౌరవ వేతనం ఇస్తామన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా వారి గోడును పట్టించుకోకుండా వారిని ఉపేక్షించడం తగదని వెంటనే ముఖ్యమంత్రి చొరవ తీసుకొని వారిని పిలిచి చర్చించి వారి యొక్క ఉద్యోగాలను క్రమబద్ధీకరించి వారికి గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె చేయడం కారణంగా పాఠశాలలలో సిలబస్ పూర్తి కాక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, రెండు మూడు రోజుల తర్వాత ఎస్ఎస్ఏ ఉద్యోగులు అన్ని శాఖల నుండి సమ్మెలో పాల్గొని సమ్మె ఉధృతం చేస్తామని ప్రభుత్వం స్పందించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని పేర్కొన్నారు

# ధర్మపురి క్షేత్రాభివృద్ధి కోసం కృషి చేస్తాం

**ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్**



ధర్మపురి ప్రభాతవార్త : ధర్మపురి క్షేత్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణం లోని పలు వీధుల్లో సోమవారం వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి గోదావరి నదిలో మురికి నీరు కలవకుండా ఎస్ టి. పి నిర్మాణానికై పరిపాలన అనుమతుల కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. స్థానిక కూరగాయల మార్కెట్ సందర్శించి కూరగాయల మార్కెట్లో నిర్మించిన గద్దెలు కూరగాయలు విక్రయించే వారికి సౌకర్యంగా లేకపోవడంతో వాటిని కూల్చి వేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మాత శిశు ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేయడం జరుగుతుందని, ఆటో డ్రైవర్ల సౌకర్యం కోసం ఆటో స్టాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి వెళ్లి లక్ష్మి నరసింహ స్వామి వారితోపాటు శ్రీరామ పాదుకలను దర్శించుకున్నారు.

# మోడల్ స్కూల్కు వాటర్ ప్లాంట్ ఫ్రీజర్ బహుకరణ



చిగురుమామిడి, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తు కోసం, కార్పొరేట్ విద్యకు ప్రభుత్వ పాఠశాల విద్య ఏమాత్రం తీసి పోవద్దు అనే దృక్పథం తో చిగురు మామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం వాషింగ్ టన్ తెలంగాణ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 1,00,000 రూపాయల విలువగల వాటర్ ప్లాంట్ తో బాటు ఫ్రీజర్ ను కూడా బహుమతిగా అందజేసినట్లు వాషింగ్ టన్ తెలంగాణ అసోసియేషన్ సభ్యులు పన్యాల రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఇట్టి వాటర్ ప్లాంట్ ను సోమవారం రోజున హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, విద్యాధికారి వి పావని గార్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశాల్లో ఉన్న మన తెలుగు వాళ్లైనా పన్యాల నాగార్జున రెడ్డి అధ్యక్షతన పని చేస్తున్న ఈ సంఘం మన ప్రాంత ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాల ఏర్పాటు కొరకు కృషి చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించటం మన అందరికి గర్వ కారణం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలను, అవసరాలను గుర్తించి వాషిం గ్టన్ తెలంగాణ అసోసియేషన్ వారు ముందుకు రావడం హర్షించదగిన విషయమని వారు కొనియాడారు. ప్రతి విద్యార్థి చదువు తో బాటు మొదటగా క్రమశిక్షణ, మంచి భాషా పరిజ్ఞానం అలవర్చుకోవాలన్నారు. క్రమశిక్షణ వలన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని తెలిపారు. ఈ వాటర్ ప్లాంట్ ఫ్రీజర్ ద్వారా దాదాపు 700 మంది విద్యార్థులకు ప్రతి రోజు శుద్ధ త్రాగునీరు లభించనుంది మండల విద్యాధి కారి వి పావని, మోడల్ స్కూల్ ప్రిన్సి పాల్ హర్షిత్ కౌర్, వాషింగ్టన్ తెలం గాణ అసోసి యేషన్ సభ్యులు పన్యాల రాజశేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాంబారి బాబు, పూదరి వేణుగోపాల్, గజ్జెల రాములు, ఎనగందుల లక్ష్మణ్, బో యిని వేణుగోపాల్ మోడల్ స్కూల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల వరుస సంఘటనలపై.. ప్రజావాణిలో పిర్యాదు

మెట్ పల్లి, ప్రభాతవార్త: మెట్ పల్లి మండలం లోని పెద్దాపూర్ గురుకుల పాఠశాల, కళాశాలలో ఇటీవల విద్యార్థులపై జరుగు తున్న వరస సంఘటనలపై నిజ నిర్ధారణ కమిటీ వేసి న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఖిప్రజావాణిఖి లో కలెక్టర్ కు పిర్యాదు చేసారు.కాగా ప్రస్తుత విద్యాసంవత్సరం జులై, 2024 నుండి డిసెంబర్ వరకు మూడుసార్లు విద్యార్థులకు పాము కాటుకు గురైన విషయం వివరిస్తూ.. అందులో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా, మరో ఆరుగురు విద్యార్థులు చికిత్స తీసుకుని , కొలుకున్న విషయం పిర్యాదు లో వివరించారు. పై సంఘటనలు పాము కాటుతో సంభవించి నవేనా లేక ఇతరత్రా ప్రయోగాలు ఏమైనా జరుగుతున్నాయా అనే విష యం పై నిజనిర్ధారణ కమిటిని వేసి, నిజాలను వెలికి తీసి మరో సంఘటన జరగకుండా చూడడంతో పాటు తల్లిదండ్రుల భయాందోళనలను తొలగిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రజల్లో ప్రజావాణిపై కరువైన అవగాహన

**ప్రజా ప్రభుత్వంలో నైన నమ్మకం పెంచాలంటున్న ప్రజలు**

ఎండపల్లి ,ప్రభాతవార్త :

ప్రజా వాణి అంటే,నమ్మకంతో బారులు తీరిన ప్రజలు.అర్జీలు స్వీకరించి పరిశీలించే అధికారులు. వివిధ సమస్యలపై వచ్చే నాయకులు.. వీటితో ప్రతి సమస్య పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా వాణి నుండి మండలంలో జరిగే ప్రజా వాణి,కార్యక్రమం రద్దిగా ఉండేది కానీ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యల్ని ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లు,ప్రజల సమస్యల్ని పరిష్కరించ లేక పోవడం, వివిధ కారణాల రీత్యా ప్రజా వాణికి ఆదరణ కరువైంది, మండల కార్యాలయాలు ప్రజ వాణి కార్యక్రమం లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వెల వెల బోతున్నాయి ,కొద్ది పాటి జనం ప్రజా భవన్ హైదరాబాద్,జిల్లా కలెక్టర్ కార్యాలయం కు వెళుతున్న మండలంలో మాత్రం. ఆ దిశగా ప్రజలు కాన రావడం లేదు స్పందన అంతంత మాత్రమే,అందరు అంత దూరం ప్రయాణం చేయలేరు కదా ,, కాగా మండల కేంద్రము లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి ఎలాంటి అర్జీలు రాలేదని అధికారులు తెలుపడం గమనార్హం, నూతనంగా ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం గా పిలుచుకునే కాంగ్రెస్ ప్రభుత్వం అయిన ప్రజలకు నమ్మకం కలిగించేలా జిల్లా నుండి మండల స్థాయిలో కూడా ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పిస్తూ ,ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం మండల స్థాయిలో కూడా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించేల చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# పొలంలో నాట్లు వేసిన ఆల్ఫోర్స్ విద్యార్థులు

సుల్తానాబాద్ ప్రభాతవార్త : జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక ఆల్ ఫోర్స్



పాఠశాలకు చెందిన విద్యా ర్థులు పొలం బాట పట్టి పొలం లో నాట్లు వేశారు. నిత్యం మనం తినే ఆహార ధాన్యాన్ని రైతులు పంటను ఏ విధంగా పండిస్తారని ప్రత్యక్షంగా విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించారు . రైతులు చేసే పనితీరును విద్యార్థులతో కలిసి నాట్లు వేయడం ఎరువు చల్లడం వంటివి చేసి విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక పలువురిని కంటతడి పెట్టించింది. అంతకుముందు పొలం వద్ద కేక్ కట్ చేసి మహిళ రైతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సి పాల్ తో పాటు అధ్యాపక బృందం రైతులు బండ మాధవి, రేణుక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ‘ప్రజావాణి’ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**
ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా, సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు.అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 333 దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కరీంనగర్ వార్త

## కాకతీయలో గణిత దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ కట్టరాంపూర్ లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్లో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ట్రస్మా రాష్ట్ర ముఖ్య సలహాదారు, గ్రాడ్యుయేట్ ఎంఎల్ సి అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు,ముఖ్య అతిథులుగా ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చునూరి సురేందర్,ట్రస్మా నగర సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బండ శ్రీకాంత్,ట్రస్మా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, రిషి విద్యాసంస్థల చైర్మన్ కామారపు చెన్నప్ప, కరీంనగర్ కిడ్స్ కేర్ స్కూల్ కరస్పాండెంట్ గిరిబాబు,కాకతీయ పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ మానవ నాగరికత గణితంతో ముడిపడి ఉందన్నారు..ప్రతి ఒక్కరు కూడా గణితంలో ముందంజలో ఉండాలని తెలిపారు. కాకతీయలో తయారుచేసిన గణిత పరిశోధనలు భవిష్యత్ తరాలకు శాస్త్రవేత్తలుగా ఎదగడంలో ఇలాంటి విద్యార్థులు ముందు ఉంటారని కొనియాడారు. చిన్ననాటి నుండే విద్యార్థులను పరిశోధకులుగా ఎదగడానికి ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలని కోరారు. 125 గణిత ప్రాజెక్టులు తయారుచేసిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ , ముఖ్య అతిథులతో కలిసి ప్రోత్సహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అర్చన, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన సుడా చైర్మన్



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. పది లక్షలతో మహిళా సమాఖ్య భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సోమవారం శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆరు లక్షల వ్యయంతో అయిదు కూడళ్ళలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజల కోరిక మేరకు అవసరమైన దగ్గర అభివృద్ధికి నిధులు వెచ్చిస్తున్నామని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళలాంటివని త్వరలో రేషన్ కార్డులు కూడా ఇవ్వబోతున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మడుపు మోహన్,బానోతు శ్రవణ్ నాయక్,పిట్టల రవీందర్,డిఈ రాజేంద్ర ప్రసాద్,కంకణాల అనిల్ కుమార్,శంకరయ్య,లక్ష్మీనారాయణ, నిర్మల,అంజమ్మ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్రస్థాయి యోగా పోటీలు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**తీగలగుట్టపల్లిలోని ఎస్ వి జెసి బాలుర కళాశాలలో యోగా గంగోత్రి తెలంగాణ సంస్థ నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు ఘనంగా నిర్వహించామని నిర్వహకుడు యోగా గంగోత్రి జనరల్ సెక్రెటరీ కె ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో సోమవారం తెలిపాడు. తెలంగాణ రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల నుండి 320 మంది పాల్గొని చక్కని ప్రతిభ కనపరిచారని తెలిపారు.. ఫార్వర్డ్ బెండింగ్ ,బ్యాక్ బెండింగ్ బ్యాలెన్స్, ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్ అనే నాలుగు రకాల అంశాలు నిర్వహించమన్నారు.గెలుపొందిన విద్యార్థులకి పతకాలు సర్టిఫికెట్లు అందజేసారు. ఎస్ వి జె సి ద్రోణాచార్య అకాడమీ సౌజన్యంతో ఈ కార్యక్రమము నిర్వహించగా చైర్మన్ గంగోత్రి గౌరవ అధ్యక్షుడు ఊట్కూరి మహిపాల్ రెడ్డి,అధ్యక్షుడు రేవల్లి రాజలింగం, కళాశాల డైరెక్టర్స్ వరప్రసాద్, కాంతాల రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి మరియు యోగా గంగోత్రి అసోసియేషన్ కార్యనిర్వాహకవర్గం తదితరులు పాల్గొన్నారు.



# ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**
కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి అనంతరం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి కేకు కట్ చేసి జిల్లా ప్రజలకు క్రిస్మస్, న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు సందేశం ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. సాటివారితో శాంతంగా, ప్రేమపూర్వకంగా మెలగాలన్నారు. అధికారులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. జిల్లాలోని కేజీబీవీ విద్యార్థినులు తయారు చేసిన వస్తువులతో కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్నివాల్ ను కలెక్టర్, నగర పాలిక కమిషనర్ చాహత్ బాజ్ పేయి, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా పలు వస్తువులను కొని ప్రోత్సాహక బహుమతి అందించారు.



## పారమితలో ఘనంగా జాతీయ గణితదినోత్సవం



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ప్రముఖ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినం పురస్కరించుకొని సోమవారం వేడుకలు ఘనంగా జరిగాయి.విద్యార్థులు గణితానికి సంబంధించిన వివిధ మాడళ్ళను తయారుచేసి ప్రదర్శించారు. శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర పై చేసిన నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రకాల గణిత సమస్యలను పరిష్కరించడం నిరంతరం సాధన చేయాలన్నారు.ప్రతీ విషయం పై సమగ్ర అవగాహన తెచ్చుకొని భవిష్యత్తులో గొప్ప గణిత ఆవిష్కరణలు చేసి దేశ గొప్పతనం నలుదిశలా విస్తరింప చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన,అనూకర్ రావు,రశ్మిత, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, టి.యస్.వి.రమణ, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో,భవానీ, సరిత,గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థ పై నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ పై ప్రభుత్వం నిర్లక్షయంగా వ్యవహరిస్తుందని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి లేకపోవడంతో సమీక్షలు లేక గందరగోళ పరిస్థితిలో విద్యారంగం ఉందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న సమస్యలు పరిష్కారం కావడం లేదని విమర్శించారు. సోమవారం కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడరు..సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ గత సంవత్సరం నుంచి ఉన్న విద్యా వ్యవస్థ పై సీఎం సమీక్షలు లేకుండా పోయాయని అన్నారు. ఓవైపు ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్లు, పాము కాట్లు జరుగుతున్నయాని తెలిపారు.. శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ కళాశాలలో విద్యార్థులు వరుస ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిపై విచారణ లేదని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలుకు కృషి చేస్తున్నామని చెపుతున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి తన వద్ద ఉన్న విద్యాశాఖకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలు ఏడాదైనా ఒకటి ఎందుకు అమలు చేయలేదని ఆరోపించారు.. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలు వచ్చే విద్యాసంవత్సరం ముందస్తు అడ్మిషన్లు ఇప్పటినుంచే చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్న వారిపై చూసి చూడనట్లు విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. యూనివర్సిటీలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, నూతన ఈసి సభ్యులను వెంటనే నియమించాలన్నారు.విద్యాశాఖ మంత్రి ప్రత్యేకంగా ఉండి నిత్యం సమీక్షలు చేస్తే ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం అయి ఉండేవని వెంటనే రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామారాపు వెంకటేష్,మచ్చ రమేష్, నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్,నగర నాయకులు సందీప్ రెడ్డి,సాయి కృష్ణ, శ్రావణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలను వేగవంతం చేయాలి

### - పంచాయితీ కార్యదర్శులకు గుండె బాబు ఆదేశాలు

కమలాపూర్, ప్రభాత వార్త:



ఉప్పల్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం సర్వేలు నిర్వహిస్తున్న సర్వే బృందాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండలంలో 18,618 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను పరిష్కరించేందుకు 33 బృందాలను ఏర్పాటు చేసి సర్వేలు నిర్వహిస్తున్నారు. ఒక్కో బృందం రోజుకు కనీసం 25 కుటుంబాలను సర్వే చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బైరి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


### - అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీవో

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు పరిశీలించారు. ఉపాధి హామీ నిధులతో నిర్మించిన నాయిని పుష్పశ్రీ తిరుపతిరావు పశువుల కొట్టాన్ని, పుల్ల లలిత పశువుల శాలను సందర్శించారు. గ్రామంలో చేపట్టిన ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పథకంలో పెండింగ్‌లో ఉన్న పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందిని అధికారి ఆదేశించారు. అన్ని ప్లాంటేషన్ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆయన వారిని ఆదేశించారు. అన్ని ప్లాంటేషన్లలో 100 మొక్కలు బతికేలా చూడాలని, జంతువుల నుండి మొక్కలను రక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారి సిబ్బందిని ఆదేశించారు. మొక్కలను సక్రమంగా నిర్వహించకపోతే సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నర్సరీలకు సంబంధించి ప్రతి నర్సరీలో గ్రామస్తుల అవసరాలకు సరిపడా మొక్కలు ఉండేలా చూడాలని సిబ్బందిని అధికారి ఆదేశించారు. అలాగే గ్రామస్తుల అవసరాల మేరకు మొక్కలను పంపిణీ చేయాలని సూచించారు. నర్సరీలను సక్రమంగా నిర్వహించకుంటే పంచాయతీ కార్యదర్శులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. మరో రెండు రోజుల్లో నర్సరీల్లో నాట్లు పూర్తి చేయాలని, వందశాతం విత్తనాలు మొలకెత్తేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధి హామీ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భారతవనికి పి.వి... మనందరికి టీ.వి...

### ఆయన సేవలు మరవలేనివి.. ఒడితల ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



భారతదేశానికి పండిత జవహార్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాందీల ఆశయాలకు అనుగుణంగా అట్టడుగు వర్గాల పేదలు, అందనంత ఎత్తుకు ఎదగడానికి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని క్లిష్ట పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి, టెక్నాలజీ, మొబైల్ రంగాన్ని ప్రైవేటీకరణ చేసి, దేశంలో వినూత్న మార్పు తీసుకువచ్చిన తెలంగాణ హుజురాబాద్ బిడ్డ, బహుబాషా కొవిధుడు, పాములపర్తి వెంకట నర్సింహారావు (పి.వి.) మన దేశానికి ఒక టీ.వి అని, 20వ వర్ధంతి సందర్భంగా ఒడితల ప్రణవ్ గొప్పగా కొనియాడారు. సోమవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారీగా ఏర్పాటు చేసిన పివి వర్ధంతి సభను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ దేశాలకు పోటీగా అనేక రంగాలలో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని, దేశానికి పునాది రాళ్లుగా మార్చారని ఆయన కొనియాడారు. ఈ రోజు భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన మొదటి వరుసలో నిలబడింది అంటే.. పివి నర్సింహారావు పరిపాలన దక్షత భారతదేశాన్ని అత్యున్నత శిఖరాలకు చేర్చించదన్నారు. ప్రపంచ దేశాలు పివి సలహాలను, సూచనలను ఆయన ఆర్థిక విధానాలను ఎంతగానో ఆకర్షించాయన్నారు. బహుభాషా కొవిదుడుగా పేరు గాంచిన హుజురాబాద్ వంగర ముద్దుబిడ్డ, కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేసాడని ప్రణవ్ అన్నారు. విద్యావ్యవస్థలో శాస్రీయ కోణాలను సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి, దేశ వ్యాప్తంగా నవోదయ పాఠశాలలను నెలకొల్పి, భవిష్యత్తు తరాల విద్యార్థులకు బాటలు వేసారని ప్రణవ్ అన్నారు. అనంతరం హుజురాబాద్ సమీపాన ఉన్న భీమదేవరపల్లి మండలం పివి నర్సింహారావు స్వగ్రామం వంగర గ్రామంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పివి నర్సింహారావు కుమార్తె వానిదేవితో కలిసి, వర్ధంతి వేడుకల్లో పాల్గొని, ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి అట్రాసిటీ ఇంచార్జి తిప్పారపు సంపత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి కిరణ్‌కుమార్, మిడిదొడ్డి రాజు, సొల్లు బాబు, మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, కొలిపాక శంకర్, గూడురి స్వామిరెడ్డి, పుల్లూరి సదానందం, కె శ్రీనివాస్, ఖలీద్, లంకదాసరి ప్రవీణ్, సొల్లు సునీతలతో పాటు వందలాది మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజివాగు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్రజావాణిలో వినతి


బోయినిపల్లి, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం స్థంభంపల్లి గ్రామంలో గంజివాగు వద్ద హై లెవల్ బ్రిడ్జీ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ప్రతి వర్షాకాలంలో గ్రామ ప్రజలకు, పరిసర ప్రాం తాలు దాదాపుగా 40 గ్రామాల లోని ప్రజలు, రైతులు, కూలీలు, గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ పనులు తాత్కలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు నిర్మాణం సరిగ్గా లేక ప్రయాణికులు, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోని బ్రిడ్జీ పూర్తి పనులు వెంటనే పూర్తి చేసే విధంగా చొరవ తీసుకోని గ్రామ మాజీ సర్పంచ్ జ్యోతి కరుణాకర్ సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు అందజేశారు.

# అక్రమ కట్టడాలపై ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు లోని ఎంప్లాయిస్ కాలనీ లో నూతన మున్సి పల్ నిబంధనలను పాటించకుండా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు ఇష్టారాజ్యంగా అక్రమంగా ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు చెల్పూరి రాములు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ ఆదాయానికి ఎగనామం పెడుతూ రాజకీయ నాయకుల అండదండలతో మమ్ములను అడిగే వారు లేరనే ధీమాతో మున్సిపల్ నుండి సాధారణ గృహ నిర్మాణానికి అనుమతులు తీసుకుని టౌన్ ప్లానింగ్ నిబంధనలకు వ్యతిరేకంగా తన ఇష్టం వచ్చిన తీరుగా ఎలాంటి అనుమతులు లేకుండా పై అంతస్తులు నిర్మించుకోవడం జరుగుతుందని, దీనిపై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు.

## హుజూరాబాద్ వార్త



# ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

బోయినిపల్లి, ప్రభాతవార్త:



బోయినిపల్లి మండల కేంద్రంలో బోయినిపల్లి రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ నాగ మల్లేశం అధ్యక్షతన జాతీయ రైతు దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గుంటి శంకర్, కోరే కొమురయ్య, మెరుపుల గంగాధర్, ధ్యావ నరేందర్ రెడ్డి, నాగం అనిల్, గుంటి తిరుపతి, పెగ్గర్ల శంకర్, దాసరి సుధాకర్, సాంబ కొమురయ్య, లక్ష్మినారాయణ, మల్లేశం, రాజు, శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ కోర్టు ఏజీపీ గా శ్రీనివాస్ గౌడ్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ కోర్టు అదనపు ప్రభుత్వ న్యాయవాది (ఏజీపీ)గా గుర్రం శ్రీనివాస్ గౌడ్ ని నియమిస్తూ ప్రభుత్వ లీగల్ అఫైర్స్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఏజిపిగా శ్రీనివాస్ గౌడ్ మూడేళ్ల పాటు కొనసాగుతారు. శంకరపట్నం మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ గతంలో కూడా రెండు పర్యాయాలు ఏజీపీగా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తన నియామకానికి సహకరించిన రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస్ గౌడ్ నియామకం పట్ల హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, న్యాయవాదులు గౌరు సమ్మిరెడ్డి, టి. సాయన్న, ముక్కెర రాజు, జి. లక్ష్మణమూర్తి, పి. శ్రీధర్ బాబు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# వంశీ మృతదేహాన్ని తీసుకురావడానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం

కమలాపూర్, ప్రభాత వార్త:

అమెరికాలో మృతి చెందిన బండి వంశీ కుటుంబాన్ని భారతీయ జనతా పార్టీ (బిజెపి) కమలాపూర్ మండల విభాగం ఓదార్చింది. మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్, మండల మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి. రాజ్ మహ్మద్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బుర్ర కుమారస్వామి తదితర బీజేపీ నాయకులు కుటుంబాన్ని పరామర్శించారు. మాదన్నపేట గ్రామంలో వారి పర్యటన సందర్భంగా నాయకులు కుటుంబ సభ్యులతో మాట్లాడి, వంశీ భౌతికకాయాన్ని భారతదేశానికి తీసుకురావడానికి తమ సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వారు కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి, వంశీ మృతదేహాన్ని త్వరలో తీసుకురావడానికి కృషి చేస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అంతకు ముందు వంశీ మృతదేహాన్ని భారతదేశానికి తీసుకురావడానికి సహాయం చేయాలని వంశీ కుటుంబం కేంద్ర మంత్రిని అభ్యర్థించింది. దీనిపై స్పందించిన బండి సంజయ్ కుమార్ కేంద్ర విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జై శంకర్‌కు లేఖ రాశారు.

పెద్దపల్లి వార్త

# కేంద్ర మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షాను బర్ రఫ్ చేయాలని గోదావరిఖనిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. కార్యక్రమానికి మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి హాజరై ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, అనంతరం నిరసన చేపట్టారు. కేంద్ర మంత్రి హోదాలో నిండు పార్లమెంట్ సభలో అమిత్ షా డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను అవమానపరచడం అంటే భారత జాతి మొత్తాన్ని అవమానించడమేనని అన్నారు. ఈ వ్యాఖ్యలతో అమిత్ షా కేంద్ర మంత్రి పదవికి అనర్హుడిగా భావిస్తున్నామని, వెంటనే ఆయన్ని బర్తరఫ్ చేయాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్వ లింగస్వామి, కొలిపాక సుజాత మల్లయ్య, పాతపల్లి ఎల్లయ్య, ముస్తాఫా, తిరుపతి, బొమ్మక రాజేష్, గట్ల రమేష్, కొప్పుల శంకర్, సింహాచలం, చుక్కల శ్రీనివాస్, దాసరి సాంబమూర్తి, గడ్డం శ్రీనివాస్, బాబుమియా, కుంట సది, అల్లి శంకర్, దొంతుల కిరణ్, పవన్, సర్వేష్, తేజ తదితరులున్నారు.

# వివక్ష చూపడం మాని సమస్యలు పరిష్కరించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కాంట్రాక్టు కార్మికులపై యాజమాన్యం వివక్ష చూపడం మాని సమస్యలను పరిష్కరించాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి డిమాండ్ చేశారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం నిరసన చేపట్టారు. అనంతరం జిఎం డి.లలిత్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఇప్పటికైనా యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, జీవో 22 గురించి యాజమాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఇంధన శాఖ మంత్రికి రాసిన లేఖపై స్పందించాలని, ఖాళీ క్వార్టర్లు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని , ప్రతి నెల 7వ తేదీ లోపు వేతనాలు ఇవ్వాలని, కన్వేయన్స్ డ్రైవర్లకు గతంలో బిల్లుల నుంచి రికవరీ చేసినన 15శాతం డబ్బులు డ్రైవర్ల అకౌంట్‌లో వేయాలని, వీటితోపాటు పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



నిరసనలో నాయకులు మేదరి సారయ్య, పి.రాజు, సిహెచ్.ఉపేందర్, ఇండ్ల ఓదెలు, టి.నరహరి రావు, చంద్రయ్య, కిరణ్, రాజయ్య, అంజి, వినోద, ప్రసాద్, జీన, చిలకమ్మ, శాంతి, కుమారి, లక్ష్మి, శ్రీను తదితరులున్నారు.

## కేంద్ర మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ, రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ డిమాండ్ చేశారు. బిజెపి నాయకులు ఒకరేమో రాజ్యాంగాన్ని మారుస్తామని, ఇప్పుడు ఏకంగా కేంద్ర మంత్రి హోదాలో అమిత్ షా అంబేద్కర్‌పై వ్యంగంగా మాట్లాడడని, దళితులపై అమిత్ షా ఎంత కక్ష కలిగి ఉన్నాడో ఆయనమాట్లాడే మాటల్లో అర్థమవుతుందని అన్నారు. వెంటనే అమిత్ షా తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమిత్ షాతో దేశ ప్రజలకు క్షమాపణ చెప్పించాలని, లేకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళనలు, ఉద్యమాలు జరుగుతాయని హెచ్చరించారు.

## ఘనంగా అంతర్జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం రోజున అంతర్జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా పెద్దాపూర్ లో రైతులను ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకెళ్ల లక్ష్మీ నరసయ్య ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వాలు ఎటువంటి మేలు చేసే పథకాలను అమలు చేయడం లేదని రైతులు ధాన్యం పండిస్తేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు.రైతు దినోత్సవ సందర్భంగా,రైతులను సన్మానించుకోవడం చాలా గర్వకారణంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఉయ్యాల వెంకటేష్,మాజీ మండల అధ్యక్షులు కొండపల్లి కృష్ణమూర్తి, మాజీ ఉపసర్పంచ్ కల్లపల్లి అంజయ్య,గుండు చంద్రమౌళి, వెంకటయ్య,బాలకృష్ణ ,శ్రీను, సంతోష్,రాజేశం,పెసరి రాజేశం గ్రామ రైతులు పాల్గొన్నారు.



## విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో సింగరేణి డే వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి 136వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, సింగరేణి రిటైర్డు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని అధ్యక్షులు దండం రాజు రాంచందర్ రావు అధ్యక్షతన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కొర్రె ముల సుప్రభాత్ టౌన్‌షిప్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం అసోసియేషన్ ఉప ప్రధానకార్యదర్శి ఆళవందార్ వేణు మాట్లాడారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, యాజమా న్యాలు, ప్రభుత్వాలు కనీస పెన్షన్ 15వేలు చెల్లించాలని, అన్ని రకాల అపరిమిత వైద్య సేవలు అందించాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భూపల్లి బానయ్య, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, కంచె బీరయ్య, సలహాదారులు టి.ఉమాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎస్.నర్సింగ్ రావు, గీసా కనకయ్య, కార్యవర్గ సభ్యులు జివి రాజిరెడ్డి, లక్ష్మినారాయణ, ఎం.రాజానర్సు, ఎ.ప్రభాకర్, అరుల్ కుమార్ తదితరులున్నారు. అనంతరం సీనియర్ సింగరేణి రిటైర్డు ఉద్యోగి బుచ్చిరెడ్డికి బీష్మ అవార్డు ప్రకటించి, శాలువాతో సత్కరించారు.

## ప్రతి గ్రామంలో ఎర్ర జెండా ఎగరవేయాలి

ఓదెల ప్రభాత వార్త :



ఓదెల మండల కేంద్రం తోపాటు ప్రతి గ్రామంలో ఎర్ర జండా ఎగరవేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వసంతా ఉత్సవాలను ప్రతి గ్రామంలో మండలంలో ఘనంగా నిర్వహించాలి ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు తాళ్ల పెల్లి సురేందర్ మాట్లాడుతూ భారతదేశంలో 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో ఏర్పడింది 100 వసంతలకు అడుగుపెడుతున్న సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను ప్రజలకు వివరించడానికి ప్రతి సిపిఐ కార్యకర్త ప్రచారం నిర్వహించాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు మహోత్సవ ఉద్యమాలు నడిపింది శ్రామికులను సమీకరించి యూనియన్ ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం 8 గంటల పని దినం కోసం న్యాయబద్ధమైన వేతనాల కోసం ఉద్యోగ భద్రత కోసం పోరాడింది విద్యార్థి యువజన సంఘాలు ఏర్పాటుచేసి ఉద్యమాలు నిర్వహించింది భారత కమ్యూనిస్టు పార్టీ అని వారన్నారు

## రైతులకు ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ ప్రెసిడెంట్ గాలి సునీత ఆధ్వర్యంలో పాలకుర్తి రైతులకు సోమవారం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా లయన్ సోమారపు లావణ్య హాజరై రైతులకు నుదట తిలకం దిద్ది శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించి, చిరుకానుకలు అందించారు. అన్నం పెట్టే రైతులకు దేశ ప్రజలందరూ రుణ పడి ఉంటారని, రైతు దినోత్సవం సందర్భంగా ఇలా వారిని సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సద్గుణ, స్వరూప, రైతులు బాలసాని మల్లేష్, గనేవరపు సాయి, పన్నాల లక్ష్మణ్, రామస్వామి, బండి శ్రీనివాస్, తీగల కొమురయ్య, కడారి గట్టయ్య, పన్నాల సత్య, పన్నాల కిష్టయ్య, బంపల్లి సత్తయ్య, సతీష్, రమేష్, కుమార్ తదితరులున్నారు.

## నేత్రదాత సంస్మరణ సభ

గోదావరిఖని, ప్రభాతవార్త.



అనారోగ్యంతో మరణించిన కోల కవిత మరణంలో ఇద్దరికీ కంటి చూపు ప్రసాదించారని పలువురు వక్తలు అన్నారు. నేత్రదాత కోల కవిత సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రొంపికుంట గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి మృతురాలి బంధుమిత్రులకు నేత, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. లయన్స్ క్లబ్ కమాన్‌పూర్ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి కోల కవిత చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కవిత నేత్రాలను దానం చేసినందుకు కుటుంబ సభ్యులకు అభినందన పత్రం అందించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్.లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానరామకృష్ణ రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ కార్యదర్శి మేరుగు బీష్మాచారి, మల్లేశం తదితరులు మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించి, అభినందించారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప శోభాయాత్ర

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

అయ్యప్ప శోభాయాత్రను పట్టణంలో అయ్యప్ప స్వామి భక్తులు కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక నీరుకుల రోడ్లో గల శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దేవాలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప కమిటీ ఆధ్వర్యంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మహిళలు కోలాట నృత్యాలతో మేళ తాళాలతో అయ్యప్ప నామ సంకీర్తనలతో అంగరంగ వైభవంగా దేవాలయం నుండి అయ్యప్ప రథోత్సవం బయలుదేరి పట్టణంలోని పురవీధుల గుండా శోభాయాత్ర ఘనంగా జరిపారు. స్థానిక వేణుగోపాలస్వామి గుడి వద్ద అయ్యప్ప స్వామికి జలాభిషేకం పుష్పాభిషేకం ఘనంగా అయ్యప్ప స్వాములు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప దేవాలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, అబ్బు బుచ్చిరెడ్డి, ముస్త్యాల రవీందర్, గురుస్వాములు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుంది

..కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు అన్నారు ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా వ్యవసాయ రంగంలో అత్యున్నత కృషిచేసి విప్లవత్మక మార్పులతో వ్యవసాయం చేస్తున్న రైతులు కళ్లెం సుభాష్ రెడ్డి సోమ రాజశేఖర్ రెడ్డి లను ఘనంగా సన్మానించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో రైతులను ఏనాడు పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సన్నాలకు 500 బోనస్ చెల్లించిందని తెలిపారు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు అంతకుముందు స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఆయన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో



నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్ గౌడ్, చిలుక సంజీవ్, చిలుముళ్ళ స్వప్న, గుంటి స్వరూప, గర్కుర్తి సునీత, ఈర్ల స్వామి, చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, పత్తిపాక నరేష్, పాలూరి ప్రసాద్, గాజంగి రాములు, నల్లాల అఖిల్, బూస భీమయ్య, కనుమల్ల రాజశేఖర్, ఇరుకుల్ల సంతోష్, తోడేటి విద్యాసాగర్, నెల్లి సంతోష్, యామ తిరుపతి, చీకట్ల రాజశేఖర్, బొడిగే తిరుపతి, శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్ లో నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర.. ప్రభాతవార్త

గంగాధర బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నీటి సమస్య ఉందని స్కూల్ ప్రిన్సిపాల్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకు వెళ్ళగానే తక్షణమే స్పందించి బోర్వెల్ పంపించిన విషయం తెలిసిందే, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బోర్ ప్రారంభించి విద్యార్థులకు నీటి సమస్య తీర్చారు.తదనాంతరం విద్యార్థులు మరియు అధ్యాపకులతో మాట్లాడి హాస్టల్ పరిస్థితులు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు గురుకుల హాస్టళ్లను నిర్వీర్యం చేసారని నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ మెరుగుకోసం పాటు పడతామని, హాస్టళ్లలో ఎలాంటి సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, రామిడి రాజిరెడ్డి ,రోమాల రమేష్, వొడ్నాల యగ్నేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి,సత్తు కనకయ్య,జాగిరపు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# గంగాధర పోలీసుస్టేషన్ ను తనిఖీ చేసిన సిపి అభిషేక్ మొహంతి

గంగాధర ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారు చేస్తున్న విధులు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకుని, త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాలను సందర్శించి ప్రజలతో మాట్లాడాలన్నారు. పోలీసుస్టేషన్ పరిధిలోని ప్రతీ గ్రామానికి పోలీసు సిబ్బందిని కేటాయించాలని సూచించారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటి కప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు.



గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర పోలీసుస్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఎస్సై నరేందర్ పోలీస్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త




చొప్పదండి పట్టణంలోని రైతు వేదికలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలను మార్కెటింగ్ శాఖ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలోజవహర్ పెద్ద స్వామి సైంటిస్ట్ మంజూ లత ఏ డి ఏప్రియదర్శిని , మండల వ్యవసాయ శాఖ అధికారి వంశి కృష్ణ విస్తరణ అధికారులు రమ్య జ్యోత్స్న , తాళ్లపల్లిసాయి ప్రసన్న చైర్మన్ వెలమ ఏ వన్ రెడ్డి ,వైస్ చైర్మన్ వెలమ హన్మంత రెడ్డి డైరెక్టర్లు అమరగొండ శ్రీనివాస్ ,ఊక్కటి నర్సింహరెడ్డి నిట్టు శ్రీనివాస్ , ఒరగల ఎల్లయ్య ,కాదారి గంగారాజు ,తాళ్ళ పెళ్లి మల్లేశం ప్రతి నిధులు రమేష్ , సత్యపాల్ కర్షక సీఈవో అశోక్ ,రామడుగ సీఈవో రాజు, అకౌంటెంట్ లు మోనిక, అరుణ,అన్ని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# టీబీ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

.డిటిసి ఓ డాక్టర్ రవీందర్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త** టీ బి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డిటిసి ఓ డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు ఈ మేరకు పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద టీ బి నిర్మూలనపై 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా వ్యాధికి సంబంధించిన లక్షణాలను నివారణ చర్యలను ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన ఆసుపత్రి సి హెచ్ ఓ వెంకటస్వామి నోడల్ సూపర్వైజర్ జాకీర్ పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

## విద్యార్థులకు పండుగలపై అవగాహన కల్పించడం హర్షనీయం

..మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



**చొప్పదండి ప్రభాతవార్త** విద్యార్థులకు పండగలపై అవగాహన కల్పించడం హర్షనీయమని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ముందస్తు క్రిస్టమస్ వేడుకలలో వారు పాల్గొని మాట్లాడారు విద్యార్థులకు అన్ని పండగలపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ఉపయోగంగా ఉంటుందని అన్నారు హిందూ క్రిస్టియన్ ఇతర మతాలపై విద్యార్థులు క్షేత్రస్థాయి నుంచే అవగాహన కలిగి ఉండాలని సూచించారు ఏసుక్రీస్తు జీవితం ఆదర్శప్రాయమైన జీవితం అని అన్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ పెరుమళ్ళ మానస గంగయ్య గౌడ్ మాజీ టౌన్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ జిల్లా నాయకులు గుర్రం రమేష్ గౌడ్ యువ నాయకులు నల్లల అఖిల్ కరీంనగర్ ఫాదర్ కరస్పాండెంట్ కే కిరణ్ ఉపాధ్యాయులు కురుమచలం రత్నాకర్ విజయశ్రీ సుజాత అనిత పద్మ ఎస్ కరుణ నీరజ రమాదేవి రజిత కరుణ వెన్నెల శైలజపలువురు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు

## యుటిఎఫ్ విద్య వైజ్ఞానిక సదస్సులను జయప్రదం చేయండి

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్

చొప్పదండి ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28,29,30 న మూడు రోజుల పాటు నిర్వహించే టిఎస్ యుటిఎఫ్ విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు విద్యారంగ అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ పిలుపు నిచ్చారు. విద్యా రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు,ప్రభుత్వ విద్య బలోపేతంపై విస్తృతస్థాయి చర్చ లో పలువురు మేధావులు వక్తలు ప్రసంగిస్తారన్నారు. సదస్సుకు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి,విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి,పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఇ వి నరసింహారెడ్డి మరియు పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య లను పరిష్కరించి సమ్మె విరమించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. సదస్సు గోడపత్రికను రాగంపేట కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్ రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎల్లయ్య,భవిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**- టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు**

**- మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ**

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఈ నెల 28, 29, 30న నల్గొండలో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక రాష్ట్ర మహాసభలను అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు పిలుపునిచ్చారు. టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభల గోడ పత్రికలను మండల విద్యాధికారి మురళీ నాయక్, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యా రంగంపై మేధావులతో లోతైన చర్చ జరుపబోతున్నామని తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ రావు, డాక్టర్ కె.శ్రీనివాస్, అయిషీ గోష్‌లు హాజరై వివిధ అంశాలపై విద్యా సదస్సులో ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండమనేని మహేందర్ రావు, మండల అధ్యక్షుడు మ్యాక వెంకటేశం, మండల ప్రధాన కార్యదర్శి గాలిపల్లి సంతోష్, ఉపాధ్యాయులున్నారు.

# రాష్ట్రంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందిన రైతాంగం అభివృద్ధి చెందలేదు

**- రైతు మిత్ర సంఘం అధ్యక్షులు కూరగాయల కొమురయ్య**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రాష్ట్రంలో ప్రతి రంగం అభివృద్ధి చెందిన రైతులు అభివృద్ధి చెందలేదని రైతు మిత్ర సంఘం నాయకులు అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా, వేములవాడ పట్టణంలోనీ మున్నూరు కాపు సత్రంలో శ్రీనివాస రైతు మిత్ర సంఘం అధ్యక్షులు కూరగాయల కొమరయ్య, నాలుగో వార్డ్ కౌన్సిలర్ మారం కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని రైతులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కూరగాయల కొమురయ్య కొమురయ్య, మారం కుమార్ మాట్లాడుతూ, రైతులు ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన సరైన గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అలాగే శ్రీ రాజరాజే స్వామి ఆశీస్సులు రైతులపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరగాయల మల్లేశం, నామాల పోశెట్టి, బొందిల మహేష్, సింగల్ విండో డైరెక్టర్ తోటరాజు, చిలుక రమేష్, గోపు బాలరాజు, కూరగాయల ఆగయ్య, కొండ కనకయ్య, రైతులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు..

# వేములవాడ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**-ఏసుక్రీస్తు, శాంతా క్లాస్ వేషధారణలతో అలరించిన విద్యార్థులు**

వేములవాడ ప్రభాతవార్త :



డిసెంబర్ 23:వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సరస్వతి బ్లాక్ లో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏసుక్రీస్తు, శాంతా క్రాస్, వివిధ వేషధారణలో ఆహుతులను ఆకట్టుకున్నారు. క్రిస్మస్ ముందస్తు వేడుకలను నిర్వహించడం పట్ల పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకటకృష్ణ సంతోషం వ్యక్తం చేశారు. ఈ ముందస్తు వేడుకలలో పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేశాన్ని ప్రగతి పథంలో నడిపిన తెలంగాణ ముద్దు బిడ్డ పివి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



ఎన్నో ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ప్రధాని పివి నర్సింహా రావు అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మాజీ ప్రధాని పివి నర్సింహా రావు 20వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని శాసన సభా భవనం మెంబర్స్ లాంజ్‌లోని పివి నర్సింహా రావు చిత్ర పటానికి రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శాసన సభ్యులతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశ ప్రధానిగా పివి నర్సింహ రావు చేసిన సేవలను కొనియాడారు.

# క్రిస్మస్ వేడుకలకు తమ పిల్లలను పంపివ్వడం లేదు

-విద్యార్థుల తల్లిదండ్రులు

-వేములవాడలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ముందు నిరసన

-క్రిస్మస్ వేడుకలకు తమ పిల్లలను దూరం చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన

-బీసీ సి సర్టిఫికెట్ ఉంటేనే విద్యార్థులను పంపిస్తాం అంటున్న అధ్యాపక బృందంపై విమర్శలు

వేములవాడ ప్రభాతవార్త:



డిసెంబర్ 23 క్రిస్మస్ వేడుకలకు తమ పిల్లలను తీసుకువెళ్ళామంటే గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీసుకువెళ్లనివ్వడం లేదని వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్లో గల బోయినపల్లి బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ముందు తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు. బిసి, సి సర్టిఫికెట్ ఉంటేనే క్రిస్మస్ వేడుకలకు పంపుతామని ఉపాధ్యాయులు చెప్తున్నారని మీడియాతో వాపోయారు. క్రిస్మస్ సెలవులపై ఇంకా అధికారుల ఆదేశాలు రాలేదని విద్యార్థులను పంపడం కుదరదంటూ ఉపాధ్యాయులు పొంతన లేని సమాధానం చెబుతున్నారని అన్నారు. ఏడాదికి ఒకసారి వచ్చే క్రిస్మస్ వేడుకలకు తమ పిల్లలు ఎంతో సంతోషంగా తమతో పాల్గొనే విధంగా అధికారులు సెలవులు ఇవ్వాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

# భక్తజన సంద్రంగా మారిన రాజన్న క్షేత్రం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## వేములవాడ వార్త

# చర్చిలో దుస్తుల పంపిణీ

చందుర్తి డిసెంబరు 23 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో గాస్పల్ ప్రేయర్ చర్చిలో అనాథలకు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. క్రిస్మస్ పర్వదిన క్రమంలో భాగంగా చర్చిలో సుమారు 50మంది అనాథ పిల్లలకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పుల్కం మధు ఉదారతను చాటారు. మానవ సేవే మాధవ సేవ అని పాస్టర్ గోలి నరసింహారెడ్డి భక్తులకు ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పుల్కం నారాయణ, కట్కూరి పర్వయ్య, కనకరాజు, కొమ్ము రాజనర్సు, గోలి శ్రీనివాస్, బొడ్డ ప్రకాష్, పుల్కం కరుణాకర్, ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ గోలి కరుణాకర్, పుల్కం శ్రీనివాస్, లచ్చయ్య, బొప్ప లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట ధ్వంసం న్యాయం చేయాలని మహిళా రైతు వేడుకోలు

చందుర్తి డిసెంబర్ 23 ప్రభాతవార్త:

తనకున్న వ్యవసాయ భూమిలో వరి పంటను సాగు చేయగా రామన్నపేట, ఆసిరెడ్డిపల్లి చెందిన కొందరు వ్యక్తులు పంట చేనులో బందరాళ్లు వేసి పంటను ధ్వంసం చేశారని న్యాయం చేయాలంటూ దళిత మహిళ రైతు సోమవారం పోలీసులను ఆశ్రయించింది. మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన పురుగుల నర్సవ్వ కు చందుర్తి గ్రామ శివారులో గల భూమి సర్వే నం: 198/ఆ/ఆ/2, విస్తీర్ణము ఎ, 135 గుంటల భూమిని సాగుచేస్తుంది, రామన్నపేట గ్రామానికి చెందిన తిప్పని శ్రీనివాస్ తో పాటు ఆసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన న్యాత రాకేష్, న్యాత రాజు, నేరెటి దేవయ్య,లు గత 2 సంవత్సరముల మా భూమిలో వరి పంట వేస్తే పంటను ధ్వంసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ నెల 20 న భూమిలో వరి పంట నాటు వేసినాము. ఈ నెల 21న రాత్రి వేళలలో తిప్పని శ్రీనివాస్, న్యాత రాకేష్, న్యాత రాజు, నేరెటి దేవయ్య అనే వ్యక్తులు భూమిలోని వరినారులో బండలు వేసి వరినారును ధ్వంసం చేశారన్నారు. గత సంవత్సరము కూడ వరి పంట చేతికి అందే సమయంలో ట్రాక్టర్ తో ధ్వంసం చేశారన్నారు. భూమి దగ్గరికి పోతే నన్ను నా కుటుంబ సభ్యులందరిని చంపుతామని బెదిరింపులకు గురి చేస్తున్నారని, నాకు రక్షణ కల్పించి, న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్నారు.

# పేరెంట్స్ మీటింగ్

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులతో కళాశాల ప్రిన్సిపల్ ఆర్.కేదారేశ్వర్ సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉన్న, పరీక్ష ఫీజు చెల్లించని వారి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమస్యలను చర్చించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు, వారి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు 90 రోజుల ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి, వారి నుంచి పరీక్ష ఫీజులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ బృందం పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధంగా విద్యార్థులు ముందుకు సాగాలి

**- ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్**
**- దరియాపూర్ మోడల్ స్కూల్లో కెరీర్ గైడెన్స్**

ముత్తారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త.



విద్యార్థులు ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ప్రణాళికబద్ధంగా చదువు కొనసాగించాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని దరియాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ అన్నారు. ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్లో సోమవారం ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై కెరీర్ గైడ్ కోట కిషోర్ బాబు విద్యార్థులకు పదవ తరగతి తరువాత కోర్సులు, విద్య అవకాశాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు వారి ఆసక్తికి అనుగుణంగా కెరీర్‌ను ఎంచుకునేందు సైకో మెట్రిక్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఏమిటనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థికి దిశా నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సుల గురించి తెలియజేయడం కోసమే కాకుండా డిజిటల్ రిసోర్స్ అయిన చాట్ బోట్ నెంబర్, హెల్ప్‌లైన్ నెంబర్, వెబ్‌సైట్ ఉపయోగించి కెరీర్‌పై మరింత అవగాహన పెంచుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ వారిని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన మంథని

**- భక్తిశ్రద్ధలతో అగ్ని గుండాల కార్యక్రమం**
**- మహాపడిపూజలో పాల్గొన్న శ్రీనుబాబు**

మంథని - ప్రభాతవార్త





స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్పభక్తుల భజనలతో మంథని పట్టణం మారుమ్రోగింది. స్థానిక శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో ఆదివారం రాత్రి 8గంటల నుండి అర్ధరాత్రి 2గంటల వరకు జరిగిన మహాపడిపూజ కార్యక్రమం కేరళ గురుస్వామి సంజీవ్ నంబూద్రిస్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. మంథని మండలంలోని వివిద గ్రామాల నుండి అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని సుందరంగా అలంకరించారు. దేవాలయానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 19మెట్లను వివిద రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఈ మహాపడిపూజ కార్యక్రమానికి ఐటీ మం త్రి శ్రీదర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు పాల్గొని పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాపడిపూజ కార్యక్రమంలో దేవాలయం కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ఆద్వర యంలో అగ్నిగుండా కార యక్రమ ఏర్పాట్లను నిర్వహించారు. 18వ సారి అయ్యప్ప మాల వేసుకున్న తోట రాజలింగం, కాయితోజు సమ్మయ్య, పుల్లయ్య, మిట్ట చంద్రయ్య, మధూకర్ స్వామిలు సహకారంతో ఈ మహాపడిపూజ అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్ధరాత్రి వరకు వందలాది మంధి భక్తులు పడిపూజ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం నిర్వహించిన అగ్నిగుండా కార యక్రమాన్ని భక్తులు ఆసక్తితో తిలకించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబును దేవాలయం కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా 18వ సారి అయ్యప్పదీక్ష చేపట్టిన భకు_లను సన్మానించారు. ఈసందర్భంగా మంత్రి సోదరుడు శ్రీనుబాబు మాట్లాడుతూ అయ్యప్పస్వామి అనుగ్రహం మంథని నియోజకవర్గం ప్రజలం దరిపైన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు ఎంఎస్‌రెడ్డి, అయిలయ్య, నూకల శంకర్, మల్క రామారావు, జక్కుల చంద్రశేఖర్, యెల్లంకి వంశీ, గురుస్వామి భద్రయ్య, దేవాలయం పూజారితో పాటు అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

# రైతు లేనిదే రాజ్యం లేదు

## సింగిల్ విండో కార్యాలయంలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

మంథనిరూరల్‌ప్రభాతవార్త:



రైతు లేనిదే రాజ్యం లేదని రైతే దేశానికి వెన్నుముక అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంథని సింగిల్విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ రైతులు పేరవేన లింగయ్య, కుడుదుల వెంకన్న, మూల పురుషోత్తం రెడ్డి, గుండా పాపారావు, నరేడ్ల ఓదెలు, పెంటరీ రవిలకు శాలువాలు, రైతు కండువాలు కప్పి ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతు రేయింబవళ్లు శ్రమిస్తే తప్ప తినే కంచంలోకి అన్నం రాదని, ఈ రోజు ఆరోగ్యంగా కడుపు నిండా అన్నం తింటున్నామంటే అది రైతు వల్లే అని, అలాంటి రైతులు ఆరు నెలలు కష్టపడినా ఫలితం చేతికి దక్కుతుందనే నమ్మకం లేదని, అయినా సరే రైతులు ప్రకృతి మీద, ఇటు ప్రభుత్వం మీద భారం వేసి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఒక వైపు అతివృష్టి, మరో వైపు అనావృష్టి అనునిత్యం రైతులను వెంటాడుతూనే ఉంటాయని, దేశాన్ని రక్షించే జవాన్ కు ఎంత ప్రాముఖ్యత ఉందో పట్టెడన్నం పెట్టే రైతన్నలకు అంతే ప్రాముఖ్యత ఉందని అన్నారు. అన్నదాతలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. భారత దేశ 5వ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జన్మదినమైన డిసెంబర్ 23న రైతు దినోత్సవంగా జరుపుకుంటామని, ఇతను చేసిన ఉద్యమాల వల్ల జమీందారి చట్టం రద్దయి కౌలు దారి చట్టం అమల్లోకి వచ్చిందని, రైతులకు బ్యాంకు రుణాలు అందించే విధానం అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వల్లే ఈ రోజు అనేక మంది రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ జరిగిందని అన్నారు. అంతేగాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు రైతులకు క్వింటాళ్ కు రూ.500 బోనస్ అందిస్తుండటంతో రైతుల్లో ఎనలేని సంతోషం వ్యక్తమవుతుందని అన్నారు. సంక్రాంతి నుండి రైతు భరోసా కూడా అమలు కానుందని అన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని రైతులకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్ కుమార్, నాయకులు బెజ్జంకి డిగంబర్, సవాయి గణేష్, మంథని శ్రీనివాస్, కాసిపేట బాపు, ఆర్ల నారాయణ, సంఘ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా పీవీ నర్సింహరావు 20వ వర్ధంతి వేడుకలు

మంథనిరూరల్ ప్రభాతవార్త

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు సోమవారం మంథనిలో బిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు 20వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు విగ్రాహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్, మండలం కార్యదర్శి వేముల లచ్చన్న, యూత్ అధ్యక్షులు కొండా రవీందర్, మాజీ జడ్పీటీసీ తగరం సుమలత శంకర్ లాల్, కౌన్సిలర్ ఆరెపల్లి కుమార్, మాజి మార్కెట్ చైర్మన్ అనంత రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రాజు గౌడ్, దేవుళ్ళ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ లు కనవేన శ్రీనివాస్, కన్నావేన పద్మ కొమురయ్య, ఎరుకలా తిరుపతమ్మ రవి, మీట్టే సత్యనారాయ, హరీష్, మాజీ ఎంపీటీసీ మంథని లక్ష్మణ్, లోడరి రాములు, ఆకుల మల్లేష్, కనకయ్య, అమూకుట్టి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## నేడు మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

మంథని - ప్రభాతవార్త



రాష్ట్రఐటీ మంత్రి శ్రీధర్‌బాబు మంగళవారం మంథని నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మంగళవారం ఉదయం నియోజకవర్గంలోని భూపాల పల్లి జిల్లా మహాదేవపూర్‌లో నిర్వహించే అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన నున్నారు. అదేవిధంగా మధ్యాహ్నం కాటారం మండల కేంద్రం లోని బిఎల్ఎం పంక్షన్ హాల్‌లో ప్రభుత్వం తరఫున నిర్వహించే క్రిస్మస్ వేడుకల్లో మంత్రి పాల్గొననున్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**- భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చిలువేరు స్వామి**

రామగిరి ప్రభాతవార్త:



భవన నిర్మాణ కార్మికులకు (లేబర్ కార్డు కలిగి ఉన్న) రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు కేటాయించాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. ఈ సంద ర్భంగా స్వామి మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కార్మికులు ఇండ్లు లేక ఎందరో ఉన్నారని, ఇల్లు నిర్మించే కార్మికులకే సొంత ఇండ్లు లేక అద్దె ఇండ్లలో ఉండే దుస్థితి ఏర్పడిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చే కూలీల వలన సొంత ఊళ్ళలో పని దొరకక వారి కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. భవన కార్మికులు నిర్మించే నిర్మాణాలతో సెస్ ద్వారా వచ్చే ఆదాయాన్ని వినియోగించుకునే రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల బాగోగులు చూసుకోవాలన్నారు. ఇల్లు కట్టుకోవడానికి సొంత భూమి ఉన్న నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.

## ఉత్తమ రైతుకు సన్మానం

రామగిరి ప్రభాతవార్త:



జాతీయ రైతు దినోత్సవం మరియు సిద్దిపేట జిల్లా ములుగు లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ పదవ వార్షికోత్సవ సందర్భంగా యూని వర్సిటీ వైస్ చాన్సలర్ డా. ప్రొఫెసరర్ దండా రాజిరెడ్డి అధ్యక్ష తన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆక్స్ ఫార్డ్ యూకే సైనో క్యాప్చర్ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డా. ప్రొ.ఉమా శంకర్ సాగరం చేతుల మీదుగా ఉత్తమ రైతు కల్వచర్ల గ్రామానికి చెందిన వేముల వెంకటేశ్వర్లు దంపతులను సన్మానించడం జరిగింది. వేముల వెంకటేశ్వర్లు ఈ మధ్య కాలంలోనే ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ ఉత్తమ రైతుగా గుర్తింపబడి మిలియనీర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో ఇఇఓఆర్ డైరెక్టర్ డా. ఆర్ కె మాతూర్, రిజిస్ట్రార్ ఏ.భగవాన్ లతో పాటు రత్నాపూర్ కేవీకే సైంటిస్ట్ డా.అమనగంటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# అపరశబరిమలైలో.. అంగరంగ వైభవంగా మహా పడిపూజ..

స్వామియే శరణం అయ్యప్ప.. అన్న శరణుఘోషతో పిక్కటిల్లిన దిక్కులు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



ఉత్తర తెలంగాణ ప్రాంతంలోనే అపరశబరిమలైగా పిలువబడుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో, గత నెల రోజులుగా అయ్యప్ప స్వామి మండల పూజలు నిత్యం అంగరంగ వైభవంగా, కేరళ అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే నిత్య తాంత్రిక పూజల విధానంగానే, జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రధానతంత్రి గుడవర్తి శ్రీనివాసశర్మ, మేలుతంత్రి ప్రేమ్‌శర్మల ఆధ్వర్యంలో 38వ సారి మాల ధరించిన ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో మండల పూజ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గతంలో ఎన్నడు లేని విధంగా 26 వసంతాల చరిత్రలో హుజురాబాద్ నియోజకవర్గ పరిసర ప్రాంతాల నుండే కాకుండా సదూర ప్రాంతాల నుండి ఆలయానికి వచ్చి, అయ్యప్ప స్వామి దీక్షలు స్వీకరించిన స్వాములు ఈసారి అత్యధికంగా ఉన్నారు. ఆదివారం రాత్రి 18వ సారి మాల ధరించిన రాయబరపు సురేష్ గురుస్వామి ఆధ్వర్యంలో జయేందర్ గురుస్వామి, మధు గురుస్వామిల ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం, రా త్రి 7గంటల నుండి 12గంటల వరకు అంగరంగ వైభవంగా అష్టదశ అభిషేకాలతో కన్నుల పండుగగా నిర్వహించారు. 5గంటల పాటు కొనసాగిన మహాపడిపూజ కార్యక్రమంలో గాన గాందర్వుడుగా, కరీంనగర్ జిల్లా జేసుదాసుడుగా పిలుపబడే సదాచారి బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భక్తిగీతాలు భక్తులకు వినడానికి అబాల గోబాలాన్ని సృష్టించాయి. మధ్యమధ్యలో గురుస్వాముల ఆధ్వర్యంలో స్వామియే శరణ ం అయ్యప్ప.. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకనే శరణం అయ్యప్ప.. అన్న శరణుఘోషతో జమ్మికుంట పట్టణంలోని దిక్కులు పిక్కటిల్లాయి. ఈ ఉత్స వంలో కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన నాల్గోవ తరగతి విద్యార్థిని, సాయిశ్రీరితిక.. " ఇరుమడి కట్టు..శబరిమలక్కు " అన్న పాటపై చేసిన నృత్యం అయ్యప్ప స్వాములను మంత్ర ముగ్దులను చేసింది. సుదూర ప్రాంతాల నుండి, గ్రామాల నుండి మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు.. మాలిక పురోత్తమ మాతలు ఆశేశంగా తరలివచ్చారు. ఈ సందర్బంగా సిరిమల్లె జయేందర్ గురుస్వామి మాట్లాడుతూ భగవంతుడి ఆశీస్సులతో ఆ అయ్యప్ప స్వామి ఆధేశంతో 38వ సారి మాల ధరించి, వేలాది మంది తోటి అయ్యప్ప స్వాములకు చేదోడు, వాదోడుగా అయ్యప్ప స్వామి నియమ నిష్టలకు కేంద్ర బిందువుగా ఉండే అదృష్టం భగవంతుడు కల్పించాడన్నారు. జీవితంలో ప్రతి మనిషి ఒక్కసారైన శబరిమలై సన్నిదానాన్ని సందర్శించి తీరాలని జయేందర్ గురుస్వామి విజ్ఞప్తి చేసారు. అర్దరాత్రి 12గంటల సమయంలో సురేష్ గురుస్వామి పదునెట్టంబడి వెలుగించడంతో ఒక్కసారిగా భక్తుల శరుణుఘోష అంబరాన్నంటాయి. అనంతరం స్వాములకు అల్పహారం అందించారు. మండల కాలంగా అయ్యప్ప స్వామి ఆలయంలో మహాఅన్నదాన కార్యక్రమాలు నిరంతరంగా నడుస్తున్నాయన్నారు. ఈ నెల 25వ తేదిన జమ్మికుంట పట్టణంలో మహా పంబ ఆరట్టు ఉత్స వం, ఘనంగా నిర్వహిస్తున్నట్లు జయేందర్ గురుస్వామి తెలిపారు. ఉదయం 7గంటలకు అయ్యప్ప స్వామి ఆలయం నుండి రథంపై స్వామిని ప్రతిష్టించి, పట్టణ పురవీదుల గుండా మేళాతాళాలతో స్వామి వారిని ఘనంగా ఊరేగింపుగా, జమ్మికుంట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఉన్న కోనేరు వరకు ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. అయ్యప్ప స్వామి భక్తులు భారతగడ్డపై హిందూవుగా పుట్టిన ప్రతి బిడ్డ అవకాశం కల్పించుకుని, ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సిరిమల్లె జయేందర్ గురుస్వామి తెలిపారు. ఈ పడిపూజ మహోత్స వ కార్యక్రమంలో గురుస్వాములు ముష్కె వీరరాజు గురుస్వామి, మామిడాల మనోహర్ గురుస్వామి, ఎనిమిండ్ల రాజేంద్రప్రసాద్ గురుస్వామి, ప్రతాపరెడ్డి గురుస్వామి, దండ ఎల్లారెడ్డి గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, ఒల్లాల దామోదర్ గురుస్వామి, ఒల్లాల జగదీశ్వర్ గురుస్వామి, మురళి గురుస్వామి, శ్రీధర్ గురుస్వామి, వెంకట్‌రెడ్డి గురుస్వామి, శివగురుస్వామి, సదానందం గురుస్వామి, శ్రీధర్ గురుస్వామి, మంచిర్యాల రమేష్ గురుస్వామిలతో పాటు వందలాది మంది మాలలు ధరించిన స్వాములు, మహిళలు, పిల్లలు, వృద్దులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కృష్ణవేణి విద్యార్థుల ర్యాలీ

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం,కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణీ టాలెంట్ స్కూల్ లో భారత దేశ 5వ ప్రధాని స్వర్గీయ చౌదరి చరణ్ సింగ్ 123 వ జన్మదినం పురస్కరించుకుని జాతీయ రైతు దినోత్స వం సందర్భంగా ముత్తారం మండలం లోని లక్కారం, మచ్చుపేట,రామగిరి మండలం లోని బేగంపేట గ్రామాలలో విద్యార్థిని, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కృష్ణవేణి విద్యార్థులు రైతులు చేసే కష్టం గురించి, రైతులు దేశానికి వెన్నుముక లాంటి వారు అని,వారు లేకపోతే మన పరిస్థితి ఎలా ఉంటుందో,వారు సాగు చేసే వివిధ రకాల పంటల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల. తిరుపతి రెడ్డి , ప్రిన్సిపాల్ బర్ల. శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ లు అత్తే చంద్రమోళి, మేడగొని. సతీష్, మాజీ ఎంపీటీసీ పంజాల కుమార స్వామి, పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కాంగ్రెస్ కొనరావుపేట గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు దుర్ల నారాయణ కూతురు వివాహ వేడుకలు సోమవారం జరిగాయి. ఈ వేడుకల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఆయన వెంట కొనరావుపేట గ్రామ శాఖ, ఎఎంసి డైరెక్టర్ మందల లింబయ్య, ఎఎంసి వైస్ చైర్మన్ ప్రభాకర్, సింగల్ విండో డైరెక్టర్ కరెడ్ల రమేష్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాస రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బొర్ర రవి, కార్తీక్, కస్తూరి మధూకర్ రెడ్డి తదితరులున్నారు.

## ఆపదలో అండగా మేమున్నాం అంటూ...

గొల్లపల్లి ప్రభాతవార్త :



ఆపదలో ఉన్నవారికి అండగా ఉండడం కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడమే తమ కర్తవ్యం అని తెలియచెప్పుతూ ఆపత్కాలంలో అండగా నిలుస్తున్నారు రాఘవపట్నం, గంగాదేవి పల్లె గ్రామస్తులు. గత కొంతకాలంగా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా కష్టాల్లో మేము అండగా ఉన్నాం అంటూ ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అంటూ ముందుకు వెళ్తున్నారు ఇటీవల కాలంలో గంగదేవిపల్లె గ్రామానికి చెందిన బోయపోతు కిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందగా యాభై వేలు,రాఘవపట్నం గ్రామానికి చెందిన ఉతేం భారత కు ఆర వై ఒక్క వేల రూపాయలు గ్రామస్తుల ద్వారా చందాల రూపకంగా జమ చేసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న వారికి తోచిన ఆర్థిక సహకారం అందించి మానవత్వాన్ని చాటాలన్నారు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్,కొలకాని జలంధర్, ఇండ్ల లక్ష్మీరాజం కాళ్ళ రమేష్, సిరవేణి రవి, కాసారపు ప్రవీణ్ గౌడ్, కాసాని గంగాధర్, శంకరయ్య, రాజయ్య, నర్స య్య గ్రామస్తులు పాల్గొన్నారు

## చికిత్స పొందుతూ వృద్ధుని మృతి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన మత్తమారి ఓదెలు (73) గ్రామ శివారులో గల వ్యవసాయ బావి వద్ద నీటి పైపులు అతికించుటకు చిన్న మంట పెట్టి అతికిస్తుండగా ప్రమాదవశాత్తూ ప్రక్కనే ఉన్న ఎండు గడ్డి పై నిప్పు రవ్వలు పడి మంటలు అంటుకొని మృతుడు కాలు జారీ మంటల్లో పడగానే బట్టలు, శరీరం సగ భాగం కాలిపోగా వెంటనే చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుని భార్య మల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## ఘనంగా గణిత దినోత్సవం

పెగడపల్లి, ప్రభాతవార్త:



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెగడపల్లి లో సోమవారం గణిత శాస్త్ర దినోత్స వాన్ని ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. గణిత ఉపాధ్యాయులు గణిత భావనలు ఉట్టిపడేలా గణిత ముగ్గులు,క్విజ్, వ్యాసరచన, గణిత పాటలు, కవితలు చెప్పడం జరిగింది. గణిత ముగ్గులు, క్విజ్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు ఆనందంగా పోటీలలో పాల్గొన్నారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు లలిత, గణిత ఉపాధ్యాయులు లచ్చయ్య, శ్రీనివాస్, పరమేశ్వర్, ఉపాధ్యాయులు మాధవి, శంకరయ్య, శ్రవణ్ కుమార్,, జ్యోతి, లక్ష్మణ్, విజయకుమార్, వేణుగోపాల్, సంజీవరెడ్డి, శ్రీధర్, మంజు భార్గవి, రమేష్, హైమద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి పట్ల నిబద్ధత కలిగి ఉండాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఉపాధ్యాయ వృత్తి పట్ల నిబద్ధత కలిగి ఉంటే సరైన గుర్తింపు లభిస్తుందని పలువురు వక్తలు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పిఎస్ లో ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు, సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇతర ఉద్యోగాలకు ఉపాధ్యాయ వృత్తికి చాలా వ్యత్యాసం ఉంటుందని, పిల్లల పట్ల ప్రేమతో, బాధ్యతతో వ్యవహరించిన ఉపాధ్యాయులకు ఏ ప్రాంతంలో ఉన్న సరైన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఇతర పాఠశాలకు బదిలీ అయినప్పటికీ ఉన్న సమయంలో తాము చేసిన విద్యార్థి సేవలకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బదిలీ అయిన సాధుల విజయ లత, తిరుపతి, రాజేందర్ లను శాలువాతో, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి. కవిత, స్వర్ణలత, తిరుమల, శోభారాణి, అమ్మ పాఠశాల చైర్ పర్సన్ స్వప్న, ఏంసి మాజీ చైర్మన్ మాధవి, ఆయాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కాలబైరవ స్వామి జయంతి వేడుకలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



స్వయంభూ గా వెలిసి దక్షిణ కాలభైరవ స్వామి ఆలయంగా పేరుగాంచిన గొల్లపల్లి మండలంలోని రంగధామునిపల్లి, కోసనపల్లి గ్రామ శివారులో ఉన్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయం లో జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు.మార్గశిర బహుళ అష్టమి ని పురస్కరించుకొని సోమవారము రోజు మహా కాలభైరవాష్టమి సందర్భంగా అర్చకులు గోవర్దన్,సాయికృష్ణ లు ఉదయం గణపతి పూజ, పుణ్యాహావాచనం నిర్వహించిన అనంతరం స్వామి వారికి రక్షాబంధనం ,పంచామృత అభిషేకము నిర్వహించారు కాలభైరవ స్వామి హోమము,మహా పూర్ణాహుతి యజ్ఞం, రక్ష మహదాశిర్వచనం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందించారు. అదిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు పాడి పంటలు పండి ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జగిసెట్టి స్వామి,మాజీ సర్పంచ్ కోస్న హన్మంత రెడ్డి,కమిటీ సభ్యులు రాగల్ల స్వామి,కొల్లూరి మల్లేశం,నడిమెట్ల గంగయ్య, క్యాస సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**- ప్రజావాణి ఫిర్యాదులు - 36 జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్**



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు,కలెక్టర్ (లోకల్ బాడి) గౌతమ్ రెడ్డి,కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు,మధు సుధను,జివాకర్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఒడిదుడుకులను అధిగమించి సాంకేతిక పద్ధతులను అనుసరిస్తూ ముందుకు సాగుతున్న సింగరేణి

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య**

**- ఆర్జీ 2లో ఘనంగా సింగరేణి దినోత్సవ వేడుకలు**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** అనేక ఒడిదుడుకులను అధిగమించి, అధునాతన సాంకేతిక పద్ధతులను అనుసరిస్తూ సింగరేణి సంస్థ ముందుకు సాగుతుందని ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. ఆర్జీ 2 ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం బి.వెంకటయ్య హాజరై వేడుకలను ప్రారంభించారు. ముందుగా జిఎం కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి ఉద్యోగులకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి ఉద్యోగులకు పంచారు. తదనంతరం డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి బాధ్యతతో విధులు నిర్వహించాలని అన్నారు. ఏరియాకు కేటాయించిన లక్ష్యాలను రక్షణతో సాధించాలని అన్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఆవిర్భావ వేడుకల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు హోరెత్తించాయి. ఈ కార్యక్రమంలో జిఎం రెస్క్యూ కె.శ్రీనివాస్ రెడ్డి, ఏరియా సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య, ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యాంసన్, అధికారుల సంఘం అధ్యక్షులు, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్ఓటూజిఎం రాముడు, వికెపి ప్రాజెక్ట్ అధికారి ఎ.నెహ్రూ, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, డిజిఎంలు ధనుంజయ, ఎస్.అనిల్ కుమార్, ఎర్రన్న, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డిజిఎంలు మురళీకృష్ణ, వెంకట రామచంద్ర, ఎస్‌డిఎం హుస్సైనీ, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏరియా సర్వే అధికారి బూక్య దేశాయి, ఎంఆర్ఎస్ సూపరింటెండెంట్ మాధవ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్ తదితరులున్నారు.

# అనుమతులేని అమృత హాస్పిటల్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

**- ఆసుపత్రికి అనుమతులు లేవని డిఎంఅండ్‌హెచ్‌వో ధృవీకరణ**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ పట్టణం తర్వాత, జిల్లా వైద్యశాఖ అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలో ప్రైవేట్ ఆసుపత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకస్తున్నాయని, విద్యార్థి సంఘ నాయకులు కాసర్ల ప్రవీణ్‌కుమార్ సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. గతంలోనే కరీంనగర్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌వోకు జమ్మికుంట పట్టణంలోని అమృత న్యూరో హాస్పిటల్‌కు ఎలాంటి అనుమతులు లేవని, అర్హులైన డాక్టర్లు లేరని, ఆసుపత్రి చర్యలు తీసుకోవాలని ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన, అధికారులు వారికి ఉన్న లోపభూయిష్టమైన ఒప్పందాలతో చర్యలు తీసుకోవడానికి తత్సారం చేసారని ప్రవీణ్ ఆరోపించారు. జమ్మికుంట పట్టణంలో అనుమతులు లేకుండా పలు ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి, లింగానిర్ధారణ పరీక్షలు చేస్తూ, భృణహత్యలకు పాల్పడుతున్నారని ప్రవీణ్ ఆరోపించారు. ఈ సంఘటనపై కరీంనగర్ జిల్లా డిఎంఆండ్‌హెచ్‌వో అనుమతులు లేకుండా, జమ్మికుంటలో నడుస్తున్న అమృత హాస్పిటల్‌ను 12.11.2024 రోజు నుండి మూసివేసినట్లు ఒక లేఖను విడుదల చేసారు. అనుమతులు లేని హాస్పిటల్‌లో ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ ఒపి ఫీజు 500 రూపాయల రశీదు, టెస్టుల కోసం రెండు వేల రూపాయలు, మందుల కోసం వెయ్యి రూపాయలు రాసిన ప్రిస్కిప్షన్‌ను, డాక్టర్ యండి సికేందర్ పేరున ఉన్న రిసిప్ట్‌లను కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పొందుపర్చినట్లు ప్రవీణ్ విలేకరులకు తెలిపారు. జమ్మికుంట పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు విచ్చలవిడిగా నడస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలో అనుమతులు లేకుండా నడస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, వైద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఫిర్యాదులు పంపినట్లు కాసర్ల ప్రవీణ్ విలేకరులకు తెలియజేసారు.






# ఎస్సారెస్పీ కెనాల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్


**మొదటి పేజి తురువాయి..**

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ డి/53 కెనాల్ దెబ్బతిన్న డ్రాఫ్ట్ మరమ్మత్తులకు అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే రేచపల్లి 12/ఎల్ ఆర్, రంగపేట్ 12/ఎల్ కెనాల్లకు పూడికతీత తీయడం కోసం అంచనాలు సిద్ధం చేయాలని ఈ జి ఎస్ అధికారులకు ఆదేశించారు. అలాగే ఓటి ఆప్టెక్ ద్వారా జగిత్యాల జిల్లాలోని పలు మండలానికి 64,000 ఆయకట్టవరకు రైతులకు సకాలంలో నీరు అందించాలని అధికారులకు సూచించారు. అలాగే రేచపెల్లి కెనాల్ ద్వారా సారంగాపూర్ బీర్పూర్ మండలాలకు చివరి ఆయకట్టు వరకు కెనాల్ ద్వారా సాగునీరు అందుతుందని అన్నారు. రంగ పేట కెనాల్ ద్వారా సాగునీరు రోళ్ళ వాగు ప్రాజెక్ట్ వరకు చేరుతుందని తెలిపారు.కలెక్టర్ వెంట, ఆర్డీవో మధు సుధను, డి ఆర్ డి ఓ, రఘు వరుణ్, డి ఈ, ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నిజాంబాద్ ఎంపీ అరవింద్ జగిత్యాల ఎమ్మెల్యే

**సంజయ్ కుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాల పై చర్చ**



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లో వారి నివాసం లో కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమలు చేసే అభివృద్ధి కార్యక్రమాలు జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి పనుల ప్రతిపాదనల పై చర్చించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జగిత్యాల పట్టణం జిల్లాగా మారిన తర్వాత జిల్లా హెడ్ క్వార్టర్ వేగవంతంగా అభివృద్ధి చెందుతూ అన్ని వైపులా విస్తరించింది. ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ ద్వారా 5 చెరువులు ముప్పల చెరువు, కండ్లపల్లి చెరువు, మోతె చెరువు, చింతకుంట, లింగం చెరువు వంటి చెరువుల్లోకి మురుగునీరు చేరడంతో నీటి వనరులు కలుషితమవుతున్నాయి.జగిత్యాల పట్టణ పారిశుధ్యం దృష్ట్యా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అవసరమని, మురుగునీటి శుద్ధి ప్లాంట్ అవసరమని కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. జగిత్యాల పట్టణాన్ని అమృత్2 ప్లాన్ క్రింద ప్రతిపాదించి, భూగర్భ డ్రైనేజీకి ఏర్పాటు చేయవలసిందిగా మరియు జగిత్యాల పట్టణంలో స్వచ్ఛ భారత్ అభియాన్ క్రింద ఎస్ టి పి మంజూరు కొరకు ప్రతిపాదించవలసిందిగా కోరారు.గిత్యాలకు నవోదయ మరియు కేంద్రీయ విద్యాలయం మంజూరు విషయం గురించి జగిత్యాల నియోజకవర్గ పరిధిలో బీర్ పూర్ మండలం లో ఏకలవ్య పాఠశాల ఏర్పాటుకు,బీర్ పూర్ మండలం లో కేజిబివి పాఠశాలకు స్థలం,నిధుల కేటాయింపు ప్రతిపాదనలు పంపాలని కోరడం జరిగింది. జగిత్యాల రూరల్ మండలానికి కేజీబీవీ పాఠశాల మంజూరు కు ప్రతిపాదనలు పంపాలని కోరారు. జగిత్యాల నియోజకవర్గం లో క్రిషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని జగిత్యాల నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయగా చల్ గల్ వాలంతరి క్షేత్రం లో ఏర్పాటు చేయాలని కోరారు. అల్లి పూర్ ను మండలం గా గతంలో ప్రతిపాధించడం జరిగింది మండలం గా ఏర్పాటు చేయాలని నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలని నీ జగిత్యాల మున్సిపల్ లో విలీనం చేయాలని కోరారు. జగిత్యాల అర్బన్ ,రూరల్ మండలంను పునర్విభజన చేయాలని కోరారు.ఇటీవల డిల్లి లో కేంద్ర గృహ నిర్మాణ ,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ గాఎల్ని కలిసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ది కి నిదులు మంజూరు చేయాలని కోరగా రాష్ట్రం నుండి ప్రతి పాధనలు పంపాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని,ఎంపి ధర్మపురి అరవింద్ కి సూచించిన కేంద్ర మంత్రి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారిని వారి నివాసం లో కలిసి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు కేంద్రానికి పంపడం గురించి చర్చించారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులకు తెలిపారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మంథని పట్టణానికి చెందిన ఎ.శంకర్ గౌడ్, రామగుండం 6వ డివిజన్‌కు చెందిన ఎం.లక్ష్మణ్, ధర్మారం మండలం కొత్తపల్లికి చెందిన బి.సంతోష్‌లు తమ సమస్యలపై ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రణవ్‌కు నాగలిని బహుకరించిన రైతులు


**హుజురాబాద్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లలో.. ఘనంగా జాతీయ రైతు దినోత్సవం..**

**రైతు చేతి పదివేళ్ల భూమిలోకి పోతేనే.. మనకు ఐదేళ్ల నోటిలోకి పోతాయి.. కాంగ్రెస్‌నేత ఒడితల ప్రణవ్**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

వ్యవసాయం అనే పదంలోనే... సాయం ఉంది. అగ్రికల్చర్ అనే మాటలోనే.. కల్చర్ ఉంది. ప్రపంచానికి కల్చర్‌ని సహాయం చేసే గుణాన్ని సమాజానికి నేర్పిన గొప్ప ఉపాధ్యాయులు.. మన అన్నదాతలని, వారి చేతిలోని పది వేళ్లు నిత్యం మట్టిలోకి పోతేనే.. మనందరికి ఐదు వేళ్లు నోటిలోకి పోతాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా హుజురాబాద్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయాల ఆవరణలో రైతులు, ఖరీదుదారులు, అడ్తిదారులు, హామాలీ కార్మికులు, కార్యలయ సిబ్బందితో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆదర్శవంతమైన పలువురు రైతులను ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ అన్నం పెట్టే అన్నదాతలకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందలం

ఎక్కించిందని, 21వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసి, సన్న వరిదాన్యానికి క్వింటాల్‌కు 500 బోనస్ అందించిన ఘన చరిత్ర దేశంలో తెలంగాణ ప్రభుత్వానికి ఉందని ప్రణవ్ అన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా పథకం కింద రైతాంగానికి ఆర్థిక సహాయం



అందించనుందన్నారు. ముమ్మాటికి ఇది రైతుల పక్షపాత ప్రభుత్వమని ప్రణవ్ కొనియాడారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని రైతంగానికి పేరు పేరున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ప్రణవ్‌బాబుకు సృజనాత్మకంగా తయారు చేసిన నాగలిని బహుకరించారు. రాష్ట్రంలో గత 10 సంవత్సరాలతో పొల్చుకుంటే, ఈ సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ సహాకారం రైతాంగానికి ఎంతో మేలు చేసిందన్నారు. రైతుల ఋణం తీర్చుకోవడానికే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రానున్న రోజులు రైతు సంక్షేమానికి మరింత పెద్దపీట వేస్తాయని ఒడితల ప్రణవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సదానందం, పూదరి రేణుక శివకుమార్, అఫ్సర్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి మల్లేషం, సహాయ కార్యదర్శి రాజు, నగునూరి రవీందర్, కామిశెట్టి ప్రకాష్, మార్కెట్ డైరెక్టర్ దొడ్డె శ్యాంకుమార్, గర్రెపెల్లి సతీష్, కొడారి స్వామి, కందాల తిరుపతి, మర్రి రాంరెడ్డిలతో పాటు పలువురు రైతులు, హామాలీ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ పీవీ నరసింహారావువర్ధంతి వేడుకలు

*డిసెంబర్ 23, ప్రభాతవార్త బాలసముద్రం*

: బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో భారతరత్న, మాజీ భారత ప్రధాని పీవీ నర్సింహా రావు గారి 20వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా వీపీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం మాజీ చీఫ్ విప్ మాట్లాడుతూ...భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు పీవీ గారని కొనియాడారు. దేశంలోని 14 ప్రధాన భాషలు మాట్లడగలిగే బహుభాషా కోవిదుడు పీవీ ని కీర్తించారు. తెలంగాణ వాడు భారత ప్రధానిగా సేవలందించిన పీవీ తెలంగాణకు, దేశానికి ఎంతో గర్వకారణమని తెలిపారు. రాజకీయ సంక్షోభ సమయంలోనూ సమర్థవంత పాలన అందించిన పరిపాలన దక్షుడు పీవీ అని కొనియాడారు. పీవీ నర్సింహారావు గారికి బీఆర్ఎస్ పార్టీ సముచిత గౌరవం అందించిందని అన్నారు. పీవీ గారి శత జయంతి, జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్ర ˘మంలో కుడా



మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మేకల బాబు రావు, నాయకులు నయీముద్దీన్, సుంచు కృష్ణ, డివిజన్ అధ్యక్షులు సదాంత్, సుహాస్, ఖలీల్, హరినాథ్, నాయకులు రవీందర్ రావు, పరుశురాములు, రవీందర్, జానకీరాములు, మన్సూర్, గౌస్ ఖాన్, ప్రదీప్, దశరథ్, రాజు, విజయ్, శ్రీధర్ రావు, రమేష్, రామకోటి యాకుబ్, వీరస్వామి, రాకేష్ యాదవ్, శ్రీధర్, మహమూద్, సుబ్బు, సర్దార్, దేవమ్మ, విజయ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ మార్కెట్ విధానాలను వ ఉపసరించుకోవాలి

**ఏఐకెఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి**

*డిసెంబర్ 23, ప్రభాతవార్త సుబేదారి*

:23122024 రోజున సంయుక్త కిసాన్ మోర్చ్ ఆధ్వర్యంలో సుబేదారి అమరవీరుల స్థూపం ముందు వ్యవసాయ మార్కెటింగ్ పై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పాలసీ పత్రాలను అఖిలపక్షం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంస రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవసారి గద్దెనెక్కిన తర్వాత రైతు నల్ల చట్టాలను తుంగలో తొక్కి కార్పోరేట్ వ్యవస్థ కు కొమ్ము కాస్తున్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని తీసుకువచ్చి పేద మధ్యతరగతి రైతులకు తీవ్ర నష్టం కలిగించే పాలసీలు తీసుకువచ్చి పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుకూలంగా ఉండే పాలసీలు తీసుకువచ్చి రైతులకు నష్టం చేసే విధంగా చట్టాలు చేస్తుంది ఈ కేంద్ర ప్రభుత్వం తక్షణమే నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా తక్షణమే రైతు సంఘాలతో చర్చలు జరపాలని,పంజాబ్ సరిహద్దుల్లో రైతుల



పోరాటం పై అనుచివేతను ఆపాలని గ్రేటర్ నోయిడాలో జైల్లో ఉన్న రైతు నాయకులను విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే స్ జిల్లా బాధ్యులు ఏం. చుక్కయ్య, పైడి సంఘం జిల్లా బాధ్యులు ఉత్కూరి రాములు, కౌడగాని శివాజీ, రాష్ట్ర కమిటీ సభ్యులు వక్కల కిషన్, నీల రవీందర్, మొగిలి శ్రీనివాస్ రావు, ఇందు, జ్యోతి, అనిల్, సందీప్, పరమయ్య, రాజు, అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావువర్ధంతి వేడుకలు

*రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 23*

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్వినీ ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు దేశం గర్వించదగ్గ నాయకుడు పీవీ నరసింహారావు గారు మహనీయుడి ఆశయ సాధన దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది మాజీ ప్రధాని వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన మండల పార్టీ అధ్యక్షుడు "ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ రోజు రాయపర్తి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,స రళీకృత రాజకీయ విధానాలతో ఆర్థిక విధానాలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించినా,బహుభాష కోవిందుడు,పరిపాలన దక్షుడు,మాజీ భారతదేశ ప్రధాని భారతరత్న, స్వర్గీయ శ్రీ పివి నరసింహారావు గారి వర్ధంతి సందర్భంగా.ఆ మహనీయుని చిత్రపటానికి,పూలమాలలు వేసి ఘన అంజలి ఘటించిన,కార్యక్రమం రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో జరిగింది. .ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అద్యక్షులు జాటోత్ హమ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి పాలకుర్తి సోమనాథ అలయ చైర్మన్ కృష్ణమాచార్యులు రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్ పట్టణ యూత్ అధ్యక్షులు పీరాని ప్రవీణ్సోషల్ మీడియా కాంగ్రెస్ ఆర్డినేటర్ ఉబ్బని నవీన్ మండల నాయకులు: ఒరుగంటి వెంకన్న,ప్రవీందర్ రావు,దేదావత్ రామ నాయక్,మల్యాల నరాస్నిహ మూర్తిౖ రఫి,గజ్జి సారాగం, కృష్ణామూ ర్తి,చెగ్నోడా ప్రశాంత్,దేవ్నేదర్తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

మానేరు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను జమ్మికుంట బ్లూకోర్ట్ పోలీసులు పట్టుకున్నారు. సోమవారం బ్లూ కోర్ట్ పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో వ్యవసాయ మార్కెట్ సమీపంలో గల కోరపల్లి రోడ్డు వద్ద అనుమానాస్పదంగా ఒక ట్రాక్టర్ నంబర్ టిజి 02 టి 0559 కనపడగా చెక్ చేయగా అందులో ఇసుక తరలిస్తున్నారని గమనించి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించగా సరైన పత్రాలు చూపించకపోవడంతో విలాసాగర్ గ్రామానికి చెందిన గరిగంటి అశోక్ పై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ వరంగంటి రవి తెలిపారు.

## పివి సేవలు చిరస్మరణీయం

**- జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్**

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



దివంగత మాజీ ప్రధాని పివి నరసింహారావు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు దివంగత ప్రధాని పివి నరసింహారావు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధంతి వేడుకల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని పివి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పివి దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు సాగర్, ప్రధాన కార్యదర్శి బీజిగిరి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల ప్రశాంత్, రాజేందర్, రాజు, జావిద్, అంజి, రాజ్ కుమార్, వంశీ, మహేష్, నభి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావును కలిసిన పాపిశెట్టి శ్రీధర్

*హసన్ పర్తి, డిసెంబర్ 23, ప్రభాతవార్త.*

మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సోమవారం హను మకొండ లో ఒక శుభకార్యం కీ విచ్చే యుచున్న సందర్భంగా హస న్‌పర్తి లో మర్యాదపూర్వకంగా కలిసిన 66వ డివిజన్ తీళిళీ పార్టీ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్. ఈ సందర్భంగా మాజి మంత్రి హరీష్ రావు శ్రీధర్ నీ శాలువా తో సత్కరించారు. అదే విధంగా రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి, కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించాడు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, ఉండగడుతూ ప్రజల పక్షాన పోరాడాలని శ్రీధర్ కు ఉపదేశించాడు. హరీష్ రావును కలిసిన వారిలో హసన్‌పర్తి మండల తీళిళీ పార్టీ అధ్యక్షులు బండి రజినీ కుమార్, శితిదిళీ ఉపాధ్యక్షులు పాడ్డి మల్లారెడ్డి, 66వ డివిజన్ తీళిళీ పార్టీ ఉపాధ్యక్షుడు ఇమ్మడి రాజేందర్, తీళిళీ పార్టీ సీనియర్ నాయకుడు బోడ యుగేందర్, యూత్ అధ్యక్షుడు వేల్పుల సాయి కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## పీవీకి ఘన నివాళులర్పించిన హసన్ పర్తి కాంగ్రెస్ నాయకులు.

*హసన్ పర్తి, డిసెంబర్ 23, ప్రభాతవార్త.*

ఆర్థిక సంస్కరణల పితామ హుడు , అపర చాణక్యుడు, బహుభాషా వేత్త పీవీ నరసింహా రావు 20వ వర్ధంతి వేడుకలను హసన్ పర్తి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించి, ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. . పీవీ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఆయన నిత్య విద్యార్థిగా ఉంటూ ఎదిగిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవస్థానమాజీ చైర్మన్లు జన్ను రవీందర్. బస్కురి శ్రీనివాస్. మాజీ జెడ్పిటిసి వింజమూరి వెంకటేశ్వర్లు.పుల్ల రవీందర్. దేవస్థానం డైరెక్టర్ ఆ రెల్లి వెంకటస్వామి.కోడెల మురళి. మేకల ఆనంద్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్. కుమార్. సాయిని రామరాజు. మండల్ సోషల్ మీడియా ఇంచార్జ్ బిగుళ్ల సురేష్. ఎన్ టి ఆర్ మొగిలి. శీలం రమేష్. పివి గారి బందులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.